# నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ ఆదివారం 10-12-2023 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No.L1/HQ/SD/258/2021-2023 సంపుటి :30 సంచిక:104 పేజీలు 6 వెల: రూ.1/-


## శాసనసభ సమావేశాలు 14వ తేదీకి వాయిదా

హైదరాబాద్ డిసెంబర్ 9 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); : తెలంగాణ శాసనసభ సమావేశాలు 14వ తేదీకి వాయిదా పడ్డాయి. తొలి రోజు ఎమ్మెల్యేల ప్రమాణస్వీకార కార్యక్రమం ముగిసిన అనంతరం సభను 14వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు ప్రొటెం స్పీకర్ అక్బరుద్దీన్ ఒవైసీ ప్రకటించారు.అదే రోజున స్పీకర్‌ను ఎన్నుకోనున్నారు.

ఆ మరుసటి రోజు ఉభయసభలను ఉద్దేశించి గవర్నర్ తమిళిసై ప్రసంగించనున్నారు. తర్వాతి రోజు గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానాన్ని ప్రవేశపెట్టి చర్చిస్తారు.

ఆ తర్వాత సభ ఎన్ని రోజులు నిర్వహించాలనేది స్పీకర్ ఎన్నిక అనంతరం జరిగే బీఏసీలో నిర్ణయించనున్నారు.

## కేసీఆర్‌ను వాకింగ్ స్టాండ్‌తో నడిపించిన వైద్యులు

హైదరాబాద్, డిసెంబర్ 9:మాజీ సీఎం కేసీఆర్‌కు శుక్రవారం సోమాజీగూడ యశోద వైద్యులు విజయవంతంగా తుంటి మార్పిడి చేశారు. దాదాపు 3 గంటలకు పైగా సర్జరీ చేశారు. ఆపరేషన్ సక్సెస్ కావడంతో అనంతరం సాధారణ గదికి తరలించారు. ప్రస్తుతం వైద్యుల బృందం కేసీఆర్ ఆరోగ్యాన్ని పర్యవేక్షిస్తున్నారు.

శనివారం ఉదయం వాకింగ్ స్టాండ్ సాయంతో కేసీఆర్‌ను వైద్యం బృందం నడిపించింది. కేసీఆర్ చిన్న చిన్న అడుగులు వేస్తూ ముందుకు సాగారు. ప్రస్తుతం కేసీఆర్ ఆరోగ్యం నిలకడగా ఉందని డాక్టర్లు తెలిపారు.

# ఆరోగ్యశ్రీ, మహాలక్ష్మి, చేయూత పథకాలను ప్రారంభించిన రేవంత్..

హైదరాబాద్, డిసెంబర్ 9:(నేటినిజం ప్రతినిధి) మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని సీఎం రేవంత్, మంత్రులు, ప్రొటెం స్పీకర్ ప్రారంభించారు.

శాసన సభ ఆవరణలో మహాలక్ష్మి, చేయూత పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. మహిళలు రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడ నుంచి ఎక్కడకి అయినా బస్సుల్లో ఇక నుంచి ఉచితంగా ప్రయాణం చేయవచ్చు.

ఎక్స్‌ప్రెస్, ఆర్డినరీలలో ఉచితం. అసెంబ్లీ ఆవరణలో మూడు బస్‌లను ప్రారంభించారు. ఆరోగ్య శ్రీ పథకాన్ని సైతం సీఎం రేవంత్ ప్రారంభించారు. వరల్డ్ ఛాంపియన్, కామన్వెల్త్ గోల్డ్ మెడలిస్ట్, బాక్సర్ నిఖత్ జరీన్‌కు పారిస్ ఒలింపిక్స్ సన్నద్ధత కోసం రూ.2 కోట్ల చెక్‌ను రేవంత్ అందించారు.

ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ.. ఈరోజు తెలంగాణ ప్రజలకు పండగరోజన్నారు. 2009, డిసెంబర్ 9న తెలంగాణ ప్రక్రియ ప్రారంభమైందన్నారు. తెలంగాణ తల్లి అంటే సోనియమ్మ రూపం కనిపిస్తుందన్నారు. తనది తెలంగాణ అని చెప్పుకునే అవకాశం మనకు సోనియమ్మ ఇచ్చారని రేవంత్ కొనియాడారు. తెలంగాణ ప్రజల కోసం సోనియమ్మ ఆరు గ్యారంటీలను ఇచ్చారన్నారు. ఇవాళ ఆరు గ్యారంటీలలో రెండు గ్యారంటీలను అమలు చేసే బాధ్యత ప్రభుత్వం తీసుకుందన్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా రూ.10లక్షల వరకు ప్రజలకు ఉచిత వైద్యం అందిస్తామన్నారు. మహిళలు ఈరోజు నుంచి రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా ప్రయాణించవచ్చన్నారు. ఆరు గ్యారంటీలను వంద రోజుల్లో అమలు చేస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణను సంక్షేమ రాజ్యంగా మారుస్తామని రేవంత్ తెలిపారు.

## డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్కకు ఆర్థిక శాఖ, శ్రీధర్‌బాబుకు ఐటీ శాఖ

హైదరాబాద్, డిసెంబర్ 9: సీఎం రేవంత్ రెడ్డి కేబినెట్‌లోని మంత్రులకు ఎట్టకేలకు శాఖలు కేటాయించారు. రేవంత్‌తోపాటు 11 మంది మంత్రులు గురువారం ప్రమాణస్వీకారం చేశారు. మూడురోజులవుతున్నా శాఖలు కేటాయించకపోవడంతో ఇప్పటివరకు మంత్రులెవరూ బాధ్యతలు స్వీకరించలేదు. ఇదేవిషయమై ఢిల్లీకి వెళ్లొచ్చిన సీఎం రేవంత్.. శనివారం ఉదయం మంత్రులకు శాఖలు కేటాయిస్తూ ప్రకటన విడుదల చేశారు. డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్కకు కీలకమైన ఆర్థిక శాఖ అప్పగించగా, శ్రీధర్‌బాబుకు ఐటీ, పరిశ్రమల శాఖ కేటాయించారు. మరో సీనియర్ నేత అయిన ఉత్తమ్ కుమార్ రెడ్డికి నీటిపారుదల శాఖ అప్పగించారు. ఇక హోం, పురపాలక, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖలను ముఖ్యమంత్రి తనవద్దే ఉంచుకున్నారు.

### మంత్రులు- శాఖలు

భట్టివిక్రమార్క- ఆర్థిక, విద్యుత్ శాఖ
ఉత్తమ్ కుమార్ రెడ్డి- నీటిపారుదల, పౌరసరఫరాలు
శ్రీధర్‌బాబు- ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాలు
దామోదర రాజనర్సింహ- వైద్య, ఆరోగ్యం, సైన్స్ అండ్ టెక్నాలజీ
కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి- రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ
తుమ్మల నాగేశ్వరరావు- వ్యవసాయం, చేనేత శాఖ
జూపల్లి కృష్ణారావు- ఎక్సైజ్, పర్యాటక శాఖ
పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి- రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖ
పొన్నం ప్రభాకర్- రవాణా, బీసీ సంక్షేమం
సీతక్క- మహిళా శిశు సంక్షేమం, పంచాయతీరాజ్
కొండా సురేఖ- అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ

# కొలువుదీరిన తెలంగాణ మూడో అసెంబ్లీ

## ప్రొటెం స్పీకర్‌తో కలిపి మొత్తం 101 మంది ప్రమాణం

హైదరాబాద్, డిసెంబర్ 9: తెలంగాణ మూడో అసెంబ్లీ కొలువుదీరింది. శనివారం ఉదయం 11 గంటలకు శాసనసభ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ప్రొటెం స్పీకర్ అక్బరుద్దీన్ ఒవైసీ.. ఎమ్మెల్యేల చేత ప్రమాణస్వీకారం చేయించారు. మొదట సీఎం రేవంత్ రెడ్డి, ఆ తర్వాత మంత్రులు భట్టి విక్రమార్క, సీతక్క, శ్రీధర్ బాబు, జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వర్ రావు ప్రమాణం చేశారు. అనంతరం ఎమ్మెల్యేలు ప్రమాణ స్వీకారం చేశారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు 61 మంది, బీఆర్ఎస్ నుంచి 32 మంది, ఎంఐఎం నుంచి ఆరుగురు, సీపీఐ నుంచి ఒకరు ఎమ్మెల్యేగా ప్రమాణం చేశారు. ప్రొటెం స్పీకర్‌తో కలిపి మొత్తం 101 మంది ప్రమాణం చేశారు.

### ప్రమాణం చేసిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు వీరే..

రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క, సీతక్క, శ్రీధర్ బాబు, జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వర్ రావు, చిట్టెం పర్ణికా రెడ్డి, మట్టా రాగమయి, పద్మావతి రెడ్డి, యశస్విని రెడ్డి, ఆది శ్రీనివాస్, ఆది నారాయణ, ఆడ్లూరి లక్ష్మణ్ కుమార్, అనిరుధ్ రెడ్డి, మనోహర్ రెడ్డి, బాలు నాయక్ నేనావత్, చిక్కుడు వంశీకృష్ణ, విజయ రమణారావు, దొంతి మాధవరెడ్డి, గడ్డం ప్రసాద్ కుమార్, గడ్డం వినోద్, గంధ్ర సత్యనారాయణ రావు, మధుసూదన్ రెడ్డి, బీర్ల ఐలయ్య, రామ్‌చందర్ నాయక్, కేఆర్ నాగరాజు, కే శంకరయ్య, కసిరెడ్డి నారాయణరెడ్డి, కవ్వంపల్లి సత్యనారాయణ, ప్రేమ్ సాగర్ రావు, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, కోరం కనకయ్య, రాజేశ్ రెడ్డి, కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జయవీర్ రెడ్డి, లక్ష్మీకాంతారావు, మదన్ మోహన్ రావు, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, మల్ రెడ్డి రంగారెడ్డి, మందుల సామేల్, మేడిపల్లి సత్యం, తుడి మేఘారెడ్డి, మురళీ నాయక్ భుక్యా, మైనంపల్లి రోహిత్, నాయిని రాజేందర్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, పటోళ్ల సంజీవ్ రెడ్డి, పాయం వెంకటేశ్వర్లు, రాందాస్ మాలోత్, రేవూరి ప్రకాశ్ రెడ్డి, రేకులపల్లి భూపతి రెడ్డి, టీ రామ్మోహన్ రెడ్డి, వాకిటి శ్రీహరి, వెడ్మ బొజ్జు, వేముల వీరేశం, గడ్డం వివేక్, యెన్నం శ్రీనివాస్ రెడ్డి.

### బీఆర్ఎస్ నుంచి ప్రమాణం చేసింది వీరే..

కోవా లక్ష్మి, లాస్య నందిత, పటోళ్ల సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి, అనిల్ జాదవ్, అరికెపూడి గాంధీ, బండారి లక్ష్మారెడ్డి, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, చామకూర మల్లారెడ్డి, చింతా ప్రభాకర్, దానం నాగేందర్, సుధీర్ రెడ్డి, గంగుల కమలాకర్, గూడెం మహిపాల్ రెడ్డి, జగదీశ్ రెడ్డి, కేపీ వివేకానంద, కాలే యాదయ్య, కాలేరు వెంకటేశ్, కల్వకుంట్ల సంజయ్, మాణిక్ రావు, మాధవరం కృష్ణారావు, మాగంటి గోపీనాథ్, మర్రి రాజశేఖర్ రెడ్డి, ముఠా గోపాల్, ప్రశాంత్ రెడ్డి, డాక్టర్ సంజయ్, పోచారం శ్రీనివాస్ రెడ్డి, ప్రకాశ్ గౌడ్, తలసాని శ్రీనివాస్ యాదవ్, తెల్లం వెంకట్రావ్, హరీశ్‌రావు, విజయుడు.

### ఎంఐఎం నుంచి ఆరుగురు ప్రమాణం

అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల, జాఫర్ హుస్సేన్, కౌసర్ మోయినుద్దీన్, జుల్ఫీకర్ అలీ, మహ్మద్ మాజీద్ హుస్సేన్, మహ్మద్ మోబిన్.సీఐపీ నుంచి కూనంనేని సాంబశివరావు

## గత ప్రభుత్వ సలహాదారులను తొలగించిన రేవంత్ ప్రభుత్వం

హైదరాబాద్, డిసెంబర్ 9:తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే పలు మార్పులు వేగంగా చోటుచేసుకుంటున్నాయి. కేసీఆర్ ప్రభుత్వంలో ప్రభుత్వ సలహాదారులుగా ఉన్న వారిని రేవంత్ ప్రభుత్వం తొలగించింది. ఈ మేరకు సీఎస్ శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు.

### రేవంత్ ప్రభుత్వం తొలగించింది వీరినే...

1. సీఎం ముఖ్య సలహాదారు సోమేశ్ కుమార్
2. ప్రభుత్వ ప్రధాన సలహాదారు రాజీవ్ శర్మ
3. ఇరిగేషన్ అడ్వైజర్ ఎస్కే జోషి
4. సాంస్కృతిక, దేవాదాయ సలహాదారు కేవీ రమణాచారి(రీసెంట్ రిజైన్)
5. అటవీ సంరక్షణ శాఖ ముఖ్య సలహాదారు శోభ
6. హోంశాఖ సలహాదారు అనురాగ్ శర్మ
7. ముస్లిం మైనారిటీ సంక్షేమ సలహాదారు ఏకే ఖాన్
8. ఫైనాన్స్ డిపార్టుమెంట్‌లో స్పెషల్ ఆఫీసర్ హోదాలో ఉన్న జీఆర్‌రెడ్డి, శివశంకర్
9. ఆర్ అండ్ బీ శాఖ సుధాకర్ తేజ
10. ఇంధన సెక్టార్ రాజేంద్ర ప్రసాద్ సింగ్
11. ఉద్యాన శాఖ అడ్వైజర్ శ్రీనివాస్‌రావు

గత ప్రభుత్వ సలహాదారుల నియామకాలను రద్దు చేస్తూ సీఎస్ తాజాగా ఉత్తర్వులు జారీచేయడంతో వీరంతా ఇప్పుడు ఇంటిదారి పట్టనున్నారు. వీరి స్థానంలో ప్రొఫెసర్ కోదండరామ్‌ను ప్రభుత్వ ప్రధాన సలహాదారుగా నియమించే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది.

## బీఆర్ఎస్ శాసనసభాపక్ష నేతగా కేసీఆర్ ఎన్నిక

హైదరాబాద్ డిసెంబర్ 9 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );బీఆర్ఎస్ శాసనసభాపక్ష నేతగా ఆ పార్టీ అధినేత కేసీఆర్ ఎన్నికయ్యారు. పార్టీ సీనియర్ నాయకులు కె.కేశవరావు అధ్యక్షతన శనివారం ఉదయం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలంతా సమావేశమయ్యారు. ఈ సమావేశంలో మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి.. బీఆర్ఎస్ పార్టీ శాసనసభాపక్ష నేతగా పార్టీ అధినేత కేసీఆరే ఉండాలని ఏకవాక్య తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ తీర్మానాన్ని ఎమ్మెల్యేలు బలపరిచారు. బీఆర్ఎస్ఎల్పీ లీడర్‌గా పార్టీ అధినేత కేసీఆర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.తెలంగాణ రాష్ట్ర మూడో అసెంబ్లీ మొదటి సమావేశాలు ఉదయం 11 గంటలకు ప్రారంభం కానున్నాయి. సభలో ఇటీవల జరిగిన ఎన్నికల్లో గెలిచిన ఎమ్మెల్యేల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం ఉన్న నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు సమావేశమై పార్టీ విధివిధానాలు, అభ్యర్థుల ప్రవర్తనా నియమావళి, సమావేశంలో అనుసరించాల్సిన వ్యూహం తదితర అంశాలపై చర్చించారు. సమావేశం అనంతరం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలంతా అసెంబ్లీ ముందు ఉన్న తెలంగాణ అమరవీరుల స్థూపం వద్దకు వెళ్లి నివాళులు అర్పించి అసెంబ్లీ సమావేశాలకు హాజరుకానున్నారు.

## ఇరాక్‌లోని అమెరికా రాయబార కార్యాలయంపై క్షిపణి దాడులు

బాగ్దాద్, డిసెంబర్ 9: ఇరాక్‌లోని అమెరికా రాయబార కార్యాలయం లక్ష్యంగా క్షిపణి దాడులు జరిగాయి. కార్యాలయం కాంపౌండ్ లోపల సుమారు ఏడు మోర్టర్ రౌండ్లు పడ్డాయని అమెరికా మిలిటరీ అధికారులు వెల్లడించారు. ఇరాక్‌లో ఈ మధ్య కాలంలో అమెరికా రాయబార కార్యాలయం లక్ష్యంగా జరిగిన అతిపెద్ద దాడిగా ఈ క్షిపణి దాడిని అభివర్ణించారు.

అయితే ఈ దాడిలో ఎలాంటి మరణాలు సంభవించలేదని, ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదని అమెరికా మిలిటరీ అధికారులు ప్రకటించారు. కానీ, అమెరికా రాయబార కార్యాలయంతోపాటు ఇరాక్, సిరియాలోని అమెరికా బలగాలపై కూడా డ్రోన్లు, రాకెట్లతో దాడులు జరిగాయని తెలిపారు. హమాస్-ఇజ్రాయెల్ మధ్య జరుగుతున్న యుద్ధంలో తాము ఇజ్రాయెల్‌కు మద్దతిస్తున్నందుకే ఈ దాడులు జరుగుతున్నాయని అమెరికా భావిస్తున్నది.

కాగా, ఇరాక్‌లో అమెరికా రాయబార కార్యాలయంపై దాడులకు ఇప్పటివరకు ఎవరూ బాధ్యత వహించలేదు. అయితే ఇరాక్, సిరియాలోని అమెరికా బలగాలే లక్ష్యంగా వలు దాడులు జరుగుతున్నాయి. ఇస్లామిక్ రెసిస్టెన్స్ ఇన్ ఇరాక్ పేరుతో ఇరాన్ అనుబంధ తీవ్రవాద సంస్థ ఈ దాడులకు పాల్పడుతున్నట్లు తెలుస్తున్నది.

## ప్రపంచంలోకెల్లా అత్యధిక ప్రజామోదం గల నేతగా ప్రధాని నరేంద్ర మోదీ

న్యూ డిల్లీ డిసెంబర్ 9 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ):ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మరోసారి ప్రపంచంలోకెల్లా అత్యధిక ప్రజామోదం గల నేతగా నిలిచారు. దేశంలో మోదీ నాయకత్వాన్ని 76 శాతం మంది ప్రజలు సమర్థిస్తుండగా.. 18 శాతం మంది మాత్రమే వ్యతిరేకిస్తున్నట్లు ఓ సంస్థ నిర్వహించిన సర్వేలో వెల్లడైంది.యుఎస్‌కు చెందిన మార్నింగ్ కన్సల్ట్ అనే సంస్థ నిర్వహించిన ఈ సర్వేలో.. భారతదేశంలో 76 శాతం మంది ప్రజలు ప్రధాని మోదీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారు. 18 శాతం మంది మాత్రం వ్యతిరేకిస్తున్నారు. మరో ఆరు శాతం మంది ఎటువంటి అభిప్రాయాన్ని వెల్లడించలేదు. ఇక మోదీ తర్వాతి స్థానంలో మెక్సికో అధ్యక్షుడు ఆండ్రెస్ మాన్యుయెల్ లోపెజ్ ఒబ్రేడర్ ఉన్నారు. ఆయన నాయకత్వాన్ని మెక్సికో ప్రజలు 66 శాతం మంది ఆమోదిస్తుండగా.. 29 శాతం మంది వ్యతిరేకిస్తున్నారు. ఆండ్రెస్ తర్వాత స్విట్జర్లాండ్ ప్రెసిడెంట్ అలైన్ బెర్సెట్ మూడో స్థానంలో నిలిచారు. ఆయన నాయకత్వాన్ని 58 శాతం ప్రజలు కోరుకుంటుండగా.. 28 శాతం మంది వ్యతిరేకిస్తున్నారు.ఈ సర్వేలో బ్రెజిల్‌కు చెందిన లులా డ సిల్వా, ఆస్ట్రేలియాకు చెందిన ఆంథోనీ అల్బనీస్ వరుసగా నాలుగు, ఐదు స్థానాల్లో నిలిచారు. ఇటలీ మాజీ ప్రధాని జార్జియా మెలోనీ ఈ సర్వేలో ఆరో స్థానంలో నిలిచారు. 41 శాతం మంది ఇటలీ వాసులు ఆమె నాయకత్వాన్ని కోరుకుంటున్నారు. బెల్జియంకు చెందిన అలెగ్జాండర్ డి క్రూ, అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ఇద్దరూ 37 శాతం ప్రజామోదంతో 7, 8 స్థానాల్లో నిలిచారు. ఈ సర్వేలో కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడోకు 31 శాతం, బ్రిటన్ ప్రధాని రిషి సునక్‌కి 25 శాతం, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్‌కు కేవలం 24 శాతం మాత్రమే ఆమోదం లభించింది.

## ఎమ్మెల్యేను కలిసిన మంచిప్ప ముంపు బాధితులు

నిజామాబాద్, డిసెంబర్ 9:నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన రూరల్ ఎమ్మెల్యే డా.భూపతి రెడ్డిని మంచిప్ప గ్రామ ముంపు భాదితులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. మంచిప్ప ప్రాజెక్ట్ కింద మోసపోతున్న రైతుల సమస్యలు ఎమ్మెల్యే కు వివరించారు. ఈ సందర్భంగా ఖచ్చితంగా ముంపు గ్రామాలను కాపాడుతామని హామీ ఇచ్చారు.

## పోలీసులను అడ్డుపెట్టుకుని ప్రభుత్వం కక్ష సాధింపులకు పాల్పడుతోంది

**-జనసేన సీనియర్ నేత నాదెండ్ల మనోహర్**

విశాఖపట్నం డిసెంబర్ 9 (ఎక్స్ ప్రెస్ న్యూ స్):: పోలీసులను అడ్డుపెట్టుకుని జనసేన పార్టీపై వైసీపీ ప్రభుత్వం కక్ష సాధింపులకు పాల్పడుతోందని జనసేన సీనియర్ నేత నాదెండ్ల మనోహర్ అన్నారు. జనసేన నాయకుల అరెస్టును ఖండిస్తూ శనివారం నాడు త్రీటౌన్ పోలీసు స్టేషన్‌కు నాదెండ్ల మనోహర్ వెళ్లారు. ఈ సందర్భంగా నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ...ఎన్నికలకు 90రోజులే గడువుంది ఎవరి సత్తా ఏంటో అక్కడ తేల్చుకుందాం. టైకూన్ జంక్షన్ మూసివేయడం వల్ల ప్రజలు పడుతున్న ఇబ్బందులు స్థానిక యంత్రంగానికి అర్థం కావడం లేదని చెప్పారు. ఆ జంక్షన్‌లో, వేసిన బారికేడ్లను తొలగించాలని పవన్ కళ్యాణ్ కూడా స్వయంగా చెప్పారని అన్నారు. క్రైస్తవుల భూములను అన్యాయంగా లాక్కొని, ఎంపీ నిర్మాణాలను చేస్తున్నారన్నారు. అక్రమంగా టీడీఆర్ 63 కోట్లు కొట్టేశారని చెప్పారు. అధికార పార్టీకి లొంగి పోయి పోలీసులు అరెస్ట్ చేశారని అన్నారు. ఈ రోడ్డుని తక్షణమే తొలగించాలని జనసేన డిమాండ్ చేస్తోందని నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు.

## వివాహ విందు భోజనం తిని మహిళ మృతి.. మరో 10 మందికి తీవ్ర అస్వస్థత

అమరావతి, డిసెంబర్ 9:సంతోషంగా వివాహ సంబరాలు చేసుకుంటున్న సమయంలో విషాదం చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. శ్రీకాకుళం జిల్లా మందస మండలం నల్లబొడూరులో ఓ ఇంట వివాహం జరిగింది. ఈ సందర్భంగా శనివారం బంధువులకు, మిత్రులకు వివాహ విందు భోజనం ఏర్పాటు చేశారు. విందుకు వచ్చిన బంధువులు భోజనం చేసిన కొద్ది సేపటికే తీవ్ర అస్వస్థతకు గురయ్యారు.

వీరిలో మహిళ మృతి చెందగా మరో 10 మంది అస్వస్థకు గురయ్యారు. వీరిని హరిపురం ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ జరుపుతున్నారు. వండిన ఆహారం కలుషితం కావడం వల్లే అస్వస్థతకు గురయ్యారని వైద్యులు ప్రాథమికంగా అంచనా వేశారు.


నేటి కందం- నేటికీ అందం

తాగుకు సాగుకు నీరిడి
వేగిరముగ దేశజులకు వృద్ధిని జూపన్
నాగార్జున సాగరమును
రాగాత్ముండగు జవహరు ప్రారంభించెన్?

(10-12-1955 నాగార్జున సాగర్ నిర్మాణాన్ని నెహ్రూ ప్రారంభించిన రోజు)

-రాధశ్రీ
సెల్:9494481210

# విశ్వ విఖ్యాతి పొందిన శాస్త్రవేత్త అల్ఫ్రెడ్ నోబెల్

## (10 డిసెంబర్ ప్రముఖ శాస్త్రవేత్త అల్ఫ్రెడ్ నోబెల్ వర్ధంతి' సందర్భంగా)

ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన స్వీడెన్‌కు చెందిన రసాయన శాస్త్రవేత్త, ఇంజనీరు, విస్ఫోటనాల పారిశ్రామిక వేత్త, మిలిటరీ ఆయుధాల తయారీదారు, డైనమైట్ ఆవిష్కర్త అయిన బహుముఖీన ప్రతిభ కలిగిన అల్ఫ్రెడ్ నోబెల్ 21 అక్టోబర్ 1833న కరోలినా, ఇమాన్యుయేల్ దంపతులకు జన్మించారు. అల్ఫ్రెడ్ నోబెల్ తండ్రి కూడా ఇంజనీరుగా పని చేసేవారు. పువ్వు పుట్టగానే పరిమళించినట్లు చిన్నతనంలో అనారోగ్యాల బారిన పడిన అల్ఫ్రెడ్ నోబెల్ తన తల్లితో సన్నిహితంగా ఉంటూ చిరు ప్రాయణం నుంచే నవ్య ఆలోచనలను చేయడం ప్రారంభించారు. తన 16వ ఏటనే రసాయన శాస్త్రంలో పట్టును సాధిస్తూనే ఆంగ్లంతో పాటు పలు ఇతర భాషల్లో అనర్గళంగా మాట్లాడడం నేర్చుకున్నారు. అదే క్రమంలో ఏకాగ్రతతో రసాయన పరిశోధనలు చేస్తూనే తండ్రి నడిపిన మిలిటరీ ఆయుధాల పరిశ్రమలో పని చేశారు. స్వీడెన్, ఫ్రాన్స్, యూఎస్, ఫిన్‌లాండ్, రష్యా, జర్మనీ లాంటి దేశాల్లో ప్రయాణించడం, పరిశోధనలు కొనసాగించడం జరిగింది. ఎలక్ట్రో కెమిస్ట్రీ, ఆప్టిక్స్, బయాలజీ, ఫిజియాలజీ లాంటి రంగాల్లో ప్రపంచ స్థాయి పరిశోధనలు చేసి వందల కొద్ది మేధో హక్కులు పొందారు.

### మర్చంట్ ఆఫ్ డెత్ (మరణాల వ్యాపారి):

ఆరు దశాబ్దాలకు పైగా తన జీవన ప్రయాణంలో బాలిస్టైట్, బ్లాస్టింగ్ క్యాప్, డైనమైట్, జెలటినస్ డైనమైట్ లాంటి 350కి పైగా రసాయనాలను కనుగొని పెటెంట్లను రిజిస్టర్ చేసిన అపూర్వ ఘనత నోబెల్‌ది. అప్పటి వరకు గన్ పౌడర్ మాత్రమే విస్ఫోటనంగా ఉపయోగించడం జరిగేది. గన్ పౌడర్ కన్న అనేక రెట్లు శక్తివంతమైన డైనమైట్‌ను తయారు చేయడంతో విస్ఫోటన రసాయనాల విప్లవం కొత్త మలుపు తిరిగింది. నోబెల్ అద్వితీయ కృషికి గుర్తింపుగా కృత్రిమ మూలకం పేరును 'నొబెలియం'గా నామకరణం చేయడం జరిగింది. ప్రమాదకర నైట్రోగ్లిజరిన్ రసాయనాన్ని సురక్షితంగా వాడడానికి నోబెల్ చేసిన పరిశోధనా ప్రయత్నాల్లో డైనమైట్ అనబడే శక్తివంతమైన విస్ఫోటనాన్ని తొలిసారి ఆవిష్కరించారు. డైనమైట్, ఇతర విస్ఫోటన రసాయనాలను పెద్ద ఎత్తున తయారు చేయడానికి పలు పరిశ్రమలను స్థాపించి పెద్ద వ్యాపారిగా మారిపోయారు. తాను చేసిన శక్తివంతమైన విస్ఫోటన రసాయనాల పరిశోధనలతో "మర్చంట్ ఆఫ్ డెత్ (మరణాల వ్యాపారి)" అనబడే పేరును కూడా ఆర్జించుకున్నారు.

### ప్రతిష్టాత్మక నోబెల్ బహుమతుల స్థాపన:

మానవాళి సంక్షేమానికి ప్రయోజనకరంగా ఉంటుందనే సదభిప్రాయంతో 1867లో తయారు చేసిన డైనమైట్ లాంటి విస్ఫోటనాలను ఉపయోగించి నాటి మనిషి యుద్ధాల్లో తీవ్ర వినాశనానికి డైనమైట్ వాడడంతో మానసిక క్షోభను అనుభవించి 1895లో తన ఆస్తిని వీలునామా రూపంలో ట్రస్టుకు (నేటి విలువలో 265 మిలియన్ డాలర్లు) దానం చేస్తూ అధిక పారితోషికంతో ప్రతిష్టాత్మక నోబెల్ బహుమతులను (1901 నుంచి భౌతిక, రసాయన, వైద్య, శాంతి, సాహిత్య శాస్త్ర విభాగాలు) స్థాపించా ప్రతి ఏట ప్రదానం చేయడం కొనసాగుతున్నది. 1969 నుంచి నోబెల్ గౌరవార్థం ఆర్థికశాస్త్రంలో 'బ్యాంక్ ఆఫ్ స్వీడన్' సౌజన్యంతో నోబెల్ బహుమతి ఇవ్వడం, నార్వే రాజధాని ఓస్లో నగరంలో ప్రదానం చేయడం ఆనవాయితీగా మారింది. ఒక్క శాంతి బహుమతి తప్ప మిగిలిన ఐదు నోబెల్ పురస్కారాలను తన వర్ధంతి రోజు 10 డిసెంబరున స్టాక్‌హోమ్‌లో ప్రదానం చేయడం జరుగుతోంది.

మంచి మాటలు మాత్రమే శాంతిని నెలకొల్పలేవని, సంక్షేమ చర్యలు తీసుకుంటేనే ప్రగతి సుసాధ్యమని స్పష్టం చేసిన నోబెల్ 10 డిసెంబర్ 1896న ఇటలీలో తుది శ్వాస విడిచారు. విశ్వవిఖ్యాతి చెందిన శాస్త్రవేత్త అల్ఫ్రెడ్ నోబెల్ సాఫల్య జీవితం నేటి ప్రపంచ యువతకు ఆదర్శం కావాలని, వారి పరిశోధనల దారిలో మనం కూడా నడుస్తూ సుస్థిరాభివృద్ధి దిశగా సాగాలని కోరుకుందాం.

– డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి,
99497 00037

# 100% ఆహార ధాన్యాలు, 20% చక్కెరను జనపనార సంచులలో తప్పనిసరిగా ప్యాక్ చేయాలి

న్యూఢిల్లీ, డిసెంబర్ 9:జేపీఎం చట్టం, 1987 ప్రకారం 2023-24 జనపనార సంవత్సరం కోసం జూట్ ప్యాకేజింగ్ మెటీరియల్స్ కోసం రిజర్వేషన్ నిబంధనలను ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షతన 2023 డిసెంబర్ 8న సమావేశం అయిన కేంద్ర మంత్రివర్గ ఆర్థిక వ్యవహారాల కమిటీ ఆమోదించింది.

జనపనార సంవత్సరం 2023 -24 (1 జూలై, 2023 నుంచి 30 జూన్, 2024 వరకు) ప్యాకేజింగ్‌లో తప్పనిసరిగా జనపనారను ఉపయోగించడం కోసం రూపొందించిన నిబంధనలను సమావేశం ఆమోదించింది. జనపనార సంవత్సరం 2023-24 కోసం ఆమోదించిన ప్యాకేజింగ్ నిబంధనల ప్రకారం 100% ఆహార ధాన్యాలు, 20% చక్కెరను జనపనార సంచులలో తప్పనిసరిగా ప్యాక్ చేయాల్సి ఉంటుంది.

ప్రతిపాదిత రిజర్వేషన్ నిబంధనలు భారతదేశంలో ముడి జనపనార ఉత్పత్తి,, జనపనార ప్యాకేజింగ్ మెటీరియల్ దేశీయ ఉత్పత్తి ప్రయోజనాలు రక్షిస్తాయి. దీనివల్ల ఆత్మ నిర్భర్ భారత్ కల సాకారం అవుతుంది. దేశంలో ఉత్పత్తి అవుతున్న జనపనారలో 65% జనపనార (2022-23లో) ప్యాకేజింగ్ మెటీరియల్‌గా ఉపయోగిస్తున్నారు. జేపీఎం చట్టం నిబంధనలు అమలు చేయాలన్న ప్రభుత్వ నిర్ణయం వల్ల జూట్ మిల్లులు, అనుబంధ యూనిట్లలో పనిచేస్తున్న 4 లక్షల మంది కార్మికులకు ప్రయోజనం కలుగుతుంది. సుమారు 40 లక్షల వ్యవసాయ కుటుంబాలు జీవనోపాధి పొందుతాయి పర్యావరణాన్ని రక్షించడంలో ప్రభుత్వ నిర్ణయం సహాయపడుతుంది. సహజంగా పండే జనపనార , జీవ-అధోకరణం చెందగల, పునరుత్పాదక పునర్వినియోగ ఫైబర్ గా గుర్తింపు పొందింది. పర్యావరణ ప్రమాణాలకు అనుగుణంగా జనపనార ఉంటుంది.

భారతదేశ జాతీయ ఆర్థిక వ్యవస్థ ముఖ్యంగా తూర్పు ప్రాంతంలో ఉన్న పశ్చిమ బెంగాల్, బీహార్, ఒడిశా, అస్సాం, త్రిపుర, మేఘాలయ, ఆంధ్రప్రదేశ్, తెలంగాణలలో జూట్ రంగం కీలక పాత్ర పోషిస్తోంది. పశ్చిమ బెంగాల్‌లోని ప్రధాన పరిశ్రమలలో ఒకటి.

జేపీఎం చట్టం ప్రకారం అమలు జరిగే రిజర్వేషన్ల నిబంధనలు జూట్ రంగంలో 4 లక్షల మంది కార్మికులు, 40 లక్షల మంది రైతులకు ప్రత్యక్ష ఉపాధి కల్పిస్తున్నాయి. జనపనార రైతులు, కార్మికులు మరియు జనపనార వస్తువుల ఉత్పత్తిలో నిమగ్నమైన వ్యక్తుల ప్రయోజనాలను రక్షించేందుకు జేపీఎం చట్టం, 1987 అమలు జరుగుతోంది. జనపనార పరిశ్రమ మొత్తం ఉత్పత్తిలో 75% జూట్ సాకింగ్ బ్యాగ్‌లు ఉన్నాయి. వీటిలో 85% ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, స్టేట్ ప్రొక్యూర్‌మెంట్ ఏజెన్సీలకు ) సరఫరా అవుతున్నాయి. మిగిలిన ఉత్పత్తులు నేరుగా ఎగుమతి/విక్రయాలు చేయబడతాయి.

ఆహార ధాన్యాల ప్యాకింగ్ కోసం ప్రతి సంవత్సరం కేంద్ర ప్రభుత్వం 12,000 కోట్ల రూపాయల విలువ చేసే గొనె సంచులు కొనుగోలు చేస్తోంది. దీనివల్ల జనపనార రైతులు, కార్మికుల ఉత్పత్తులకు మార్కెట్ సమస్య ఎదురు కావడం లేదు.

దేశంలో జనపనార సాకింగ్ బ్యాగ్‌ల సగటు ఉత్పత్తి సుమారు 30 లక్షల బేళ్లు (9 లక్షల మెట్రిక్ టన్నులు) వరకు ఉంది. జనపనార రైతులు, కార్మికులు, పరిశ్రమతో సంబంధం ఉన్న వ్యక్తుల ప్రయోజనాలను పరిరక్షించడానికి జ్యూట్ బ్యాగ్‌ల సాకింగ్ ఉత్పత్తికి పూర్తి సహకారం అందించడానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది.

# యురోపియన్ వ్యవసాయ కమిషనర్ జానస్జ్ వోజ్సీచోవ్స్కితో సమావేశమైన కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ సహాయ మంత్రి సుశ్రీ శోభా కరంద్లాజే

న్యూఢిల్లీ, డిసెంబర్ 9:యురోపియన్ వ్యవసాయ కమిషనర్ జానస్జ్ వోజ్సీచోవ్స్కిను ఈరోజు న్యూఢిల్లీలో కేంద్ర వ్యవసాయ,రైతు సంక్షేమ శాఖ సహాయ మంత్రి సుశ్రీ శోభా కరంద్లాజే కలిసి చర్చలు జరిపారు.

భారతదేశం అమలు చేస్తున్న . వ్యవసాయ విధానాలు, స్థిరమైన ఆహార వ్యవస్థ , మార్కెట్ సమస్యలు, భారతదేశం-ఈయు ఎఫ్‌టిఎ చర్చలు, సేంద్రీయ ఉత్పత్తుల ద్వైపాక్షిక ఒప్పందం సమావేశంలో చర్చకు వచ్చాయి.

వాతావరణాన్నితట్టుకుని వ్యవసాయ కార్యక్రమాలు సాగేలా చూసేందుకు రూపొందిన వాతావరణ పరిస్థితులకు అనువైన వినూత్న జాతీయ వ్యవసాయ విధానం సుస్థిర వ్యవసాయ అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన జాతీయ మిషన్ పథకాలతో సహా భారత ప్రభుత్వం ఇటీవల చేపట్టిన కార్యక్రమాలను మంత్రి వివరించారు.

ఈయూ కి వ్యవసాయ ఉత్పత్తులను ఎగుమతి చేయడం లో ఎదురవుతున్న వాణిజ్య అడ్డంకులను మంత్రి ప్రస్తావించారు. యూరోపియన్ కమిషన్ వద్ద పెండింగ్‌లో బాస్మతి బియ్యానికి రక్షిత భౌగోళిక సూచిక (ఉఎ) హోదా కోసం భారత దేశ అభ్యర్థనపై సానుకూలంగా స్పందించాలని ను ఆమె యురోపియన్ వ్యవసాయ కమిషనర్ను మంత్రి కోరారు.

జీ-20 అధ్యక్ష పదవిని విజయవంతం నిర్వర్తించిన భారతదేశాన్ని యూరోపియన్ కమిషనర్ అభినందించారు. భారత్ లేవనెత్తిన అంశాలు పరిశీలనలో ఉన్నాయని, త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. భారతదేశం పరిశీలనలో ఉన్న ఈయూ దేశాల అభ్యర్థనలను కూడా ఆయన గుర్తు చేశారు. మార్కెట్ అంశాలకు సంబంధించి ఈయూ దేశాల నుచ్చి అందిన అభ్యర్థనలను ఇటీవల పరిష్కరించామని తెలిపిన మంత్రి మిగిలిన సమస్యలు సరైన సమయంలో పరిష్కరిస్తామని మంత్రి తెలియజేశారు.

ద్వైపాక్షిక సమస్యల పరిష్కరించడానికి సంయుక్త వర్కింగ్ గ్రూప్ వ్యవస్థ ఏర్పాటు కావాలని యురోపియన్ వ్యవసాయ కమిషనర్ పేర్కొన్నారు. సంయుక్త వర్కింగ్ గ్రూప్ సమావేశాన్నిత్వరలో నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. వర్కింగ్ గ్రూప్ తదుపరి సమావేశాన్ని 2024 ప్రారంభంలో నిర్వహించాలని సూచించారు.

వ్యవసాయ రంగానికి సంబంధించిన విధానాలపై తరచూ చర్చలు జరపడానికి ఇరు పక్షాలు అంగీకరించాయి.

# బయోఫోర్టిఫైడ్ విత్తనాల పర్యావరణ ప్రభావం

న్యూఢిల్లీ, డిసెంబర్ 9:ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ (ఐసిఎఆర్ -ఇకార్) ఆధ్వర్యంలో 2014 నుంచి మొత్తం 124 వ్యవసాయ పంటలు సహా 142 బయోఫోర్టిఫైడ్ (బలమైన సంబంధమైన) రకాలు (బియ్యం -10, గోధుమ -43, మొక్కజొన్న -20, జొన్నవిత్తులు-11, చిన్న చిరుధాన్యాలు / జొన్నలు -13, అవిసెలు-1, కాయధాన్యం-2, సెనగలు 2, ముంగ్ బీన్ 1, ఫీల్డ్ పీ 1, ఉరాద్‌బీన్ 1, ఆవాలు -8, సోయాబీన్-7, నువ్వులు-1, వేరుశనగ -3, 18 ఉద్యానవన పంటలు (బిలగడదుంప-5, తోటకూర -3, కంద, పెండలం -2, బంగాళదుంప -2, కాలిఫ్లవర్, బెండ, ద్రాక్ష, అరటి, జామ, దానిమ్మలను అభివృద్ధి చేయడం జరిగింది.

ఈ బయోఫోర్టిఫైడ్ రకాలు పర్యావరణ పరిస్థితులపై, ముఖ్యంగా మట్టి, జలాలపై ఎటువంటి ప్రభావాన్ని చూపవు. ఎందుకంటే, వీటిని సాధారణ రకాలలాగా పెంచడం, వాటి నీటి, పోషకాల అవసరం సంప్రదాయ రకాలలా ఉంటాయి.

అన్ని బయోఫోర్టిఫైడ్ రకాలూ పంటల పరంగా సంబంధిత పంటల సంప్రదాయ రకాలకు సమానంగా లేదా మంచి దిగుబడిని కలిగి ఉంటాయి. ఈ రకాలను సాగు చేయడంలో అధిక వ్యయం లేదా దిగుబడి జరిమానా ఉండకపోవడంతో ఈ బయోఫోర్టిఫైడ్ రకాల ఉత్పత్తి అనేది ప్రస్తుతం మార్కెట్‌లో ఉన్న రకాలకన్నా ఖరీదైనది కాదు.

2019-20 నుంచి బయోఫోర్టిఫైడ్ రకాల బ్రీడర్ విత్తనాన్ని 37425.7 క్వింటాళ్ళను ఉత్పత్తి చేసి, వివిధ ప్రభుత్వ, ప్రైవేటు విత్తన ఉత్పత్తి ఏజెన్సీలకు పునాది, ధృవీకరించిన విత్తనాలను దిగువకు ఎక్కువగా అందించేందుకు సరఫరా చేయడం జరిగింది. సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు బయోఫోర్టిఫైడ్ విత్తన ఉత్పత్తులను అందుబాటులో ఉంచడంతో పాటు సాగు కోసం రైతులకు ధృవీకరించిన విత్తనం మరింత సరఫరా చేయడం జరుగుతుంది. గత ఆరేళ్ళల్లో, 10 మిలియన్ హెక్టార్ల భూమిని గోధుమ, వరి, జొన్నవిత్తలు, ఆవాలు, కాయధాన్యాల బయోఫోర్టిఫైడ్ రకాలతో కవర్ చేయడం జరిగింది.

జాతీయ ఆహార భద్రత మిషన్ (ఎన్ఎఫ్ఎస్ఎం) కింద మెరుగైన పద్ధతులపై క్లస్టర్ ప్రదర్శనలు, పంటల విధానంపై ప్రదర్శనలు, విత్తనోత్పత్తి, అధిక దిగుబడినిచ్చే రకాలు (హెచ్‌వివిలు)/ సంకర జాతి రకాల పంపిణీ, పంట ఆధారిత శిక్షణలు వంటి జోక్యాల కోసం రాష్ట్ర/ కేంద్రపాలిత ప్రాంతాల ద్వారా రైతులకు సహాయాన్ని అందించడం జరుగుతుంది. విషయాంశ నిపుణులు/ శాస్త్రవేత్తల పర్యవేక్షణలో సాంకేతిక బ్యాక్ స్టాపింగ్ (వెనుకనుంచి మద్దతు), సాంకేతికతను రైతులకు బదిలీ చేయడం కోసం ఐసిఎఆర్, రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయాలు, కృషి విజ్ఞానకేంద్రాలకు కూడా మిషన్ సహకారం అందించింది. ఎన్ఎఫ్ఎస్ఎం కింద రాష్ట్రాలు/ ఐసిఎఆర్ తాజా పంట ఉత్పత్తి సాంకేతికత ప్రదర్శనలు/ క్లస్టర్ ముందు వరుస ప్రదర్శనలు/ బయోఫోర్టిఫైడ్ రకాల ముందువరున ప్రదర్శనలను నిర్వహించవచ్చు.

ఈ సమాచారాన్ని కేంద్ర వ్యవసాయ ఉ రైతాంగ సంక్షేమ మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి రాజ్యసభకు ఇచ్చిన లిఖితపూర్వక సమాధానంలో శ్రీ కైలాస్ చౌధరి శుక్రవారం వెల్లడించారు.

# వ్యవసాయ మార్కెటింగ్‌ను మెరుగుపరచడానికి చర్యలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 9:ఉత్పత్తి మరియు ఉత్పాదకతను పెంపొందించడంతో పాటు, రైతుల ఉత్పత్తులకు లాభదాయకమైన ధరలను నిర్ధారించడానికి వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్‌ను మెరుగుపరచడానికి వివిధ చర్యలు చేపట్టడం ప్రభుత్వం యొక్క ప్రాధాన్యత. ఇది రాష్ట్ర అంశం అయినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వాల మార్కెటింగ్ చట్టాలు మరియు విధానాలలో సంస్కరణల ద్వారా నేరుగా మార్కెటింగ్, ప్రైవేట్ మార్కెట్లు మొదలైన చర్యల ద్వారా రైతులకు అందుబాటులో ఉన్న పోటీ మార్కెట్ల అభివృద్ధిని ప్రభుత్వం ప్రోత్సహిస్తుంది. వ్యవసాయ మార్కెటింగ్‌ను మరింత మెరుగుపరచడానికి, రైతులకు తమ ఉత్పత్తులను ఎలక్ట్రానిక్‌గా బహుళ మార్కెట్‌ల అందుబాటు ద్వారా పెద్ద సంఖ్యలో కొనుగోలుదారులకు పారదర్శకంగా విక్రయించేందుకు వీలుగా ప్రభుత్వం నేషనల్ అగ్రికల్చర్ మార్కెట్ (ఇ-నామ్)ను 2016లో ప్రారంభించింది. అదనంగా, రైతుల మార్కెటింగ్ నవాళ్లను పరిష్కరించడానికి, ప్రత్యేకించి చిన్న మరియు సన్నకారు రైతులకు, ప్రభుత్వం మార్కెట్ అనుసంధానాన్ని 2020లో ప్రారంభించడం ద్వారా "10,000 ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్స్ (ఈఖూబ) స్కీమ్ ఏర్పాటు మరియు ప్రోత్సాహం వంటి చర్యలు తీసుకుంది.

రూ. 1,00,000 కోట్లు వడ్డీ రాయితీ మరియు ఆర్థిక సహాయం ద్వారా గిడ్డంగులు మరియు కమ్యూనిటీ వ్యవసాయ ఆస్తులతో సహా పంటకోత అనంతర మౌలిక సదుపాయాల కోసం ఆచరణీయ ప్రాజెక్టులలో పెట్టుబడి కోసం మధ్యస్థ దీర్ఘకాలిక రుణ సౌకర్యాన్ని అందించడానికి ప్రభుత్వం కేంద్ర రంగ పథకం అగ్రికల్చర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ (ఎ ఐ ఎఫ్) ని ప్రారంభించింది. పైవి కాకుండా, ప్రభుత్వం వ్యవసాయ మార్కెటింగ్ మౌలిక సదుపాయాలను (ఏ ఎం ఐ) అమలు చేస్తోంది, ఇది వ్యవసాయ మార్కెటింగ్ కోసం సమీకృత పథకం (ఐ ఎస్ ఎ ఎం) యొక్క ఉప-పథకం, దీని కింద వ్యవసాయ ఉత్పత్తుల సామర్థ్యం, అలాగే నిల్వను మెరుగుపరచడానికి రాష్ట్రాల్లోని గ్రామీణ ప్రాంతాల్లో గోడౌన్లు / గిడ్డంగుల నిర్మాణానికి సహాయం అందించబడుతుంది. ఈ పథకం కింద, ప్రభుత్వం అర్హులైన లబ్ధిదారులకు ప్రాజెక్ట్ మూలధన వ్యయంపై 25% మరియు 33.33% చొప్పున సబ్సిడీని అందిస్తుంది.

దేశంలో 120 కంటే ఎక్కువ ప్రైవేట్ మార్కెట్ల ఏర్పాటు, రైతులకు వారి ఉత్పత్తులకు లాభదాయకమైన ధరలను నిర్ధారించడానికి పోటీ ప్రత్యామ్నాయ మార్కెటింగ్ ఛానెల్‌ని అందించడం;

రైతుల ఉత్పత్తులకు అధిక గిరాకీ అధిక రేటు ద్వారా డబ్బు ఆర్జించడానికి వ్యవసాయోత్పత్తుల మార్కెట్ కమిటీ (ఏ పీ ఎం సి) మార్కెట్ యార్డుల వెలుపల రైతు పొలంలోనే వ్యవసాయ ఉత్పత్తులను నేరుగా కొనుగోలు చేయడానికి ప్రత్యక్ష విక్రయదారులకు (ప్రాసెసర్‌లు, ఎగుమతిదారులు, వ్యవస్థీకృత చిల్లర వ్యాపారులు మొదలైనవారు) లైసెన్సు ఇవ్వడం;

రైతులు పెద్ద సంఖ్యలో కొనుగోలుదారులు మరియు మార్కెట్‌లను డిజిటల్‌గా అందుకోవటానికి ఉత్తమమైన ధరను పొందడానికి వీలు కల్పిస్తుంది.

సామూహిక బేరసారాల శక్తి మరియు విలువ జోడించిన ఉత్పత్తుల విక్రయం యొక్క ప్రయోజనాలతో పాటుగా ఇ-మార్కెట్లు, ఫ్యూచర్స్ మార్కెట్, ఎగుమతి మార్కెట్‌ను అందుకోవడంలో ఎఫ్ పీ ఓ ల రూపంలో రైతులకు వీలు కల్పిస్తుంది. విలువ గొలుసును మెరుగుపరచడానికి మరియు రైతులకు గిట్టుబాటు ధర కల్పించడానికి ప్రభుత్వం అవసరమైన చర్యలను తీసుకుంటుంది.

వ్యవసాయం మరియు రైతు సంక్షేమ శాఖ సహాయ మంత్రి శ్రీ కైలాష్ చౌదరి ఈరోజు రాజ్యసభలో లిఖితపూర్వక సమాధానంలో ఈ సమాచారాన్ని అందించారు.

# సోనియమ్మ ఆశీస్సులతో సంక్షేమ పాలన

## – కాంగ్రెస్ రాష్ట్ర నాయకురాలు స్వర్ణకుమారి

## – మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో అధినేత్రి జన్మదిన వేడుక

ఖమ్మం, డిసెంబర్ 9:(నేటినిజం ప్రతినిధి): కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ ఆశీస్సులతో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పాలన అందిస్తుందని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు మద్దినేని స్వర్ణకుమారి తెలిపారు. సోనియా జన్మదినోత్సవం సందర్భంగా శనివారం రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో నాయకులు ముదిరెడ్డి నిరంజన్ రెడ్డి తదితరులతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..పొంగులేటి శీనన్న కు ఉన్న జనాదరణ ను చూసి కీలక మూడు శాఖలు కేటాయించడం హర్షణీయం అని అన్నారు. బీఆర్ఎస్ పాలనలో జిల్లాకు ఉన్న ఒక్క మంత్రి పోయి..ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో ముగ్గురు మంత్రులు రావడం గొప్ప మార్పు అని తెలిపారు. పొంగులేటి సారథ్యంలో జిల్లా సమగ్రాభివృద్ధి చెంది రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక గుర్తింపు పొందనుందని తెలిపారు. అనంతరం జై కాంగ్రెస్..జై సోనియమ్మ..జై పొంగులేటి అంటూ శ్రేణులంతా నినాదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఖమ్మం రూరల్ మండల అధ్యక్షులు కళ్లెం వెంకటరెడ్డి, నాయకులు మద్ది మల్లారెడ్డి, మేకల మల్లిబాబు యాదవ్, గుమ్మా రోశయ్య, కొంగర జ్యోతిర్మయి, మద్ది కిషోర్ రెడ్డి, అజ్మీరా అశోక్ నాయక్, ఏనుగు వెంకట రెడ్డి, కీసర పద్మజా రెడ్డి, శ్రీ కళా రెడ్డి, కొత్తపల్లి సరిత, చంద్రు నాయక్, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఆసియాన్‌కు చెందిన మహిళా శాంతిపరిరక్షక దళాలకు టేబుల్ టాప్ విన్యాసాలు నిర్వహించిన భారత సైన్యం

న్యూఢిల్లీ, డిసెంబర్ 9:శాంతి పరిరక్షణ చర్యలలో మహిళా సైనిక సిబ్బంది సామర్థ్యాలను పెంచేందుకు, జెండర్ సంఘటితను ప్రోత్సహించే మైలురాయి చొరవలో భాగంగా, భారత సైనిక దళం ఆగేయ ఆసియా దేశాల సమాఖ్య (ఎఎస్ఇఎఎన్)కు చెందిన మహిళా అధికారులకు న్యూఢిల్లీలోని మనిక్‌షా సెంటర్‌లో టేబుల్ -టాప్ విన్యాసాలను నిర్వహించింది.

శాంతి పరిరక్షణ మిషన్లలో అంతర్జాతీయ సహకారాన్ని, సామర్థ్య నిర్మాణాన్ని బలోపేతం చేయడం, ఈ క్షేత్రంలో మహిళను సాధికారం చేసేందుకు, సెంటర్ ఫర్ యునైటెడ్ నేషన్స్ పీస్ కీపింగ్ (సియుఎన్‌పికె - ఐక్యరాజ్య సమితి శాంతి పరిరక్షణ దళాల కేంద్రం) చేస్తున్న కృషిలో ఈ విన్యాసాలు భాగం. శాంతి పరిరక్షణ చర్యలలో శిక్షణనిచ్చే భారతీయ సైన్యపు అగ్ర సంస్థ సియుఎన్‌పికె. ఇంతకు ముందు, 18 నుంచి 29 సెప్టెంబర్ 2023న సియుఎన్‌పికె ఆసియాన్ మహిళా సైనిక అధికారులకు కోర్సును నిర్వహించింది. భారత్, ఆసియాన్ సభ్య దేశాల మధ్య కొనసాగుతున్న ఉమ్మడి సైనిక శిక్షణ విన్యాసాలకు కొనసాగింపే టిటిఎక్స్. ప్రపంచ శాంతి, స్థిరత్వం, జెండర్ సమానత్వం పట్ల భారత్ భాగస్వామ్య నిబద్ధతను ఈ విన్యాసం నొక్కి చెబుతు ంది. వాస్తవ ప్రపంచ సవాళ్ళను ప్రతిఫలించే సంక్లిష్టమైన శాంతిరక్షణ పరిస్థితుల్లో వ్యూహాత్మక ప్రతిస్పందన లకు ప్రేరణకు వేదికగా ఈ విన్యాసం పని చేస్తుంది. సంక్లిష్ట మైన శాంతి పరిరక్షణ పర్యావరణకు, మహిళా శాంతి, భద్రతను ఖరారు చేసే పద్ధతులకు వారిని బహిర్గతం చేయడం కూడా ఇందులో ఉంది. ఈ కార్యక్రమంలో భారత దేశ సంపన్న శక్తిమంతమైన సంస్కృతిని ప్రదర్శించేందుకు ఢిల్లీ వారసత్వ సంపద పర్యటన కూడా ఉంది. ఈ కార్యక్రమంలో ఐరాస శాంతి పరిరక్షణ డ్రిల్స్‌తో పాటు, మేడ్ ఇన్ ఇండియా పరికరాలు వివిధ యు ఎన్ మిషన్లలో మోహరించడంపై ప్రదర్శన, ఉపన్యాసాలు, ప్రదర్శన కూడా ఉన్నాయి.

# 32 మి.మీ స్టేపుల్ ఫైబర్ దేశీ-కాటన్ సీడ్ లభ్యత

న్యూఢిల్లీ, డిసెంబర్ 9:దేశీ పత్తి జాతులు 'గాసిపియం అర్బోరియం' కాటన్ లీఫ్ కర్ల్ వైరస్ వ్యాధికి రోగనిరోధక శక్తిని కలిగి ఉన్నాయని, తులనాత్మకంగా పీల్చే తెగుళ్లను (వైట్‌ఫ్లై, త్రిప్స్ మరియు జాసిడ్‌లు) మరియు వ్యాధులను (బ్యాక్టీరియల్ బ్లైట్ మరియు ఆల్టర్నేరియా వ్యాధులు) తట్టుకోగలవని అయితే బూడిద తెగులుకు గురవుతాయని వివిధ అధ్యయనాలలో తేలింది. దేశీ పత్తి జాతులు కూడా తేమ ఒత్తిడిని తట్టుకోగలవు. దేశంలోని వివిధ పత్తి పండించే మండలాలు/రాష్ట్రాలలో వాణిజ్య సాగు కోసం విడుదల చేసిన 77 జీ. ఆర్బోరియం పత్తి రకాల్లో నాలుగు పొడవాటి లింటెడ్ రకాలు, అవి పీఏ740, పీబీ 810, పీఏ 812 మరియు పీఏ 837లను వసంతరావు నాయక్ మరాఠ్వాడా శాస్త్రవేత్తలు అభివృద్ధి చేశారు. కృషి విద్యాపీఠ్ (వీఎన్ఎంకేవీ), పర్భాని (మహారాష్ట్ర) 28-31 మి.మీ. ప్రధానమైన పొడవును కలిగి ఉన్నాయి; మరియు మిగిలిన 73 రకాలు 16-28 మిమీ పరిధిలో ప్రధానమైన పొడవును కలిగి ఉంటాయి. వీఎన్ఎంకేవీ, పత్తిపై ఇక్రా-ఆల్ ఇండియా కాటన్ రీసెర్చ్ ప్రాజెక్ట్ యొక్క పర్భానీ కేంద్రం, అప్పర్ హాఫ్ మీన్ లెంగ్త్, జిన్నింగ్ అవుట్ టర్న్, మైక్రోనైర్ వాల్యూతో సహా స్పిన్నింగ్ పరీక్షల కోసం దేశీ పత్తి రకాలను ఇక్రా-సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ రీసెర్చ్ ఆన్ కాటన్ టెక్నాలజీలో పరీక్షించింది, నాగ్‌పూర్ మరియు సెంటర్ ఈ రకాల ఫైబర్‌లు స్పిన్నింగ్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించాయి. దేశీ కాటన్ ప్రధాన ఫైబర్ యొక్క పొడవును పెంచడానికి పరిశోధన ప్రయత్నాలు నిరంతరం కొనసాగుతున్న ప్రక్రియ. 2022-23లో ఈ రకానికి సంబంధించిన 570 కిలోల విత్తనం ఉత్పత్తి చేయబడింది. తదుపరి విత్తే సీజన్‌లో విత్తడానికి రైతులకు సరిపడా విత్తనాలు అందుబాటులో ఉన్నాయి. వ్యవసాయం మరియు రైతు సంక్షేమ శాఖ సహాయ మంత్రి శ్రీ కైలాష్ చౌదరి ఈరోజు రాజ్యసభలో లిఖితపూర్వక సమాధానంలో ఈ సమాచారాన్ని అందించారు.

# పెళ్లి కావడం లేదని.. యువకుడు ఆత్మహత్య

హైదరాబాద్, డిసెంబర్ 9:పెళ్లి కావడం లేదని మనస్తాపం చెంది యువకుడు ఆత్మహత్య చేసుకున్న విషాద ఘటన హైదరాబాద్ లో చోటుచేసుకుంది. హైదరాబాద్‌లోని మీర్‌పేట్‌లో ఓ యువకుడు వివాహం కావడం లేదని ఆత్మహత్య చేసుకున్నాడు. ఇంట్లో తండ్రితో గొడవపడి జిల్లె

# పీఎంబీజేపీ కింద సువిధ శానిటరీ నాప్‌కిన్లు

న్యూఢిల్లీ, డిసెంబర్ 9:ప్రధాన మంత్రి భారతీయ జన్ ఔషధి పరియోజన (పీఎంబీజేపీ) కింద, మహిళల ఆరోగ్యం ఉ వ్యక్తిగత పరిశుభ్రత కోసం జన్ ఔషధి సువిధ శానిటరీ న్యాప్‌కిన్‌లను రూ.1 చొప్పున కేంద్ర ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చింది. దేశవ్యాప్తంగా ఉన్న 10,000కు పైగా జన్ ఔషధి కేంద్రాల్లో ఈ ప్యాడ్లను విక్రయిస్తున్నారు. పథకం ప్రారంభం నుంచి 30 నవంబర్ 2023 వరకు, 47.87 కోట్లకు పైగా జన్ ఔషధి సువిధ శానిటరీ ప్యాడ్లను జన్ ఔషధి కేంద్రాల్లో విక్రయించారు.

సువిధ శానిటరీ ప్యాడ్‌లు 10, 000కు పైగా జన్ ఔషధి కేంద్రాల్లో అత్యధిక రాయితీ ధరతో, కేవలం ఒక ప్యాడ్‌కు రూ. 1 చొప్పున విక్రయిస్తున్నారు.సువిధ శానిటరీ ప్యాడ్లు అత్యంత తక్కువ ధరలో, దేశవ్యాప్తంగా ఉన్న అన్ని జన్ ఔషధి కేంద్రాల్లో ఒక్కో ప్యాడ్‌కు రూ. 1 ధరకు అందుబాటులో ఉన్నాయి. ఈ ప్యాడ్లు భూమిలో కలిసిపోతాయి, మంచి నాణ్యతతో తయారవుతాయి.

ఈ పథకాన్ని అమలు చేసే సంస్థ అయిన 'ఫార్మాస్యూటికల్స్ ఉ మెడికల్ డివైసెస్ బ్యూరో ఆఫ్ ఇండియా' (పీఎంబీఐ), సువిధ శానిటరీ ప్యాడ్ల గురించి సామాజిక మాధ్యమాల్లో, ఇతర ప్రచార మాధ్యమాల ద్వారా ప్రచారం చేస్తోంది, మహిళల్లో వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన పెంచుతోంది.

కేంద్ర రసాయనాలు, ఎరువుల శాఖ సహాయ మంత్రి శ్రీ భగవంత్ ఖుబా ఈ రోజు లోక్‌సభలో లిఖితపూర్వక సమాధానం రూపంలో ఈ సమాచారాన్ని అందించారు.

## దివ్యాంగులను కించపరిచే విధంగా చట్టాలలో ఉపయోగించిన పదాలపై సుమోటోగా విచారణకు స్వీకరించిన చీఫ్ కమిషనర్

న్యూఢిల్లీ, డిసెంబర్ 9:21.11 .2023న 'ది హిందూ' దినపత్రిక (చెన్నై ఎడిషన్)లో ప్రచురితమైన వార్తా కథనాన్ని వికలాంగుల హక్కుల చట్టం, 2016 లోని సెక్షన్ 75 ప్రకారం వికలాంగుల ప్రధాన కమిషనర్ కోర్టు సుమోటోగా విచారణకు స్వీకరించింది.

మెదడు సంబంధిత వ్యాధితో బాధపడుతున్న తన కుమారుడి పేరిట ఒక సేవింగ్స్ ఖాతా, టర్మ్ డిపాజిట్ ప్రారంభించడానికి చెన్నై జికెఎం పోస్టాఫీసుకు ఒక సీనియర్ సిటిజన్ కొన్ని నెలల కిందట వెళ్ళి, తగిన పత్రాలు, తన కుమారుడికి జారీ అయిన జాతీయ వికలాంగ ధృవ పత్రం, నేషనల్ ట్రస్ట్ చట్టం కింద జారీ అయిన సంరక్షక ధృవీకరణ పత్రం అందించారు. వీటి ఆధారంగా ఖాతా తెరిచిన పోస్టాఫీసు పురాతన గవర్నమెంట్ సేవింగ్స్ యాక్ట్ 1873 లోని సెక్షన్ 12 ప్రకారం ఖాతాను 'పిచ్చి ఖాతా' గా వర్గీకరించింది అని 'ది హిందూ' దినపత్రిక ప్రచురించిన వార్తలో పేర్కొన్నారు.

వార్తను సుమోటోగా విచారణకు స్వీకరించిన వికలాంగుల ప్రధాన కమిషనర్ కోర్టు ఆర్ పి డబ్ల్యు డీ చట్టం సెక్షన్ 13 కింద నోటీసులు జారీ చేసింది.చట్ట నిబంధనల ప్రకారం వికలాంగులు తమ ఆర్థిక వ్యవహారాలను నియంత్రించడానికి ఇతరులతో సమానంగా హక్కులు కలిగి ఉంటారు. బ్యాంకు రుణాలు ఇతర ఆర్థిక సదుపాయాలు పొందేందుకు, చట్ట ప్రకారం తమ హక్కులు పొందే విధంగా సమ్మన్తికా ప్రభుత్వంతగిన చర్యలు తీసుకోవాలని చట్టంలో స్పష్టంగా పేర్కొన్నారని నోటీసు లో పేర్కొన్నారు. వికలాంగుల స్వయం ప్రతిపత్తి, గౌరవం, గోప్యత గౌరవించబడాలని చట్టంలోని సెక్షన్, పీఠికలో కూడా స్పష్టంగా పేర్కొన్నారు.

డిసేబిలిటీ ఇన్‌క్లూజన్ స్ట్రాటజీలో భాగంగా 2019లో ఐక్యరాజ్యసమితి ప్రారంభించిన వికలాంగ భాషా మాంద్యకాలను కూడా నోటీసులో ప్రస్తావించారు.అభ్యంతరకరంగా ఉన్న వివిధ పదాల జాబితా సిద్ధం చేసిన ఐక్యరాజ్యసమితి వీటి ఉపయోగాన్ని విడనాడాలని పేర్కొంది. అభ్యంతరకరంగా ఉన్న పదాలకు ప్రత్యామ్నాయ పదాలను కూడా ఐక్యరాజ్యసమితి సిఫార్సు చేసింది. రాబోయే దశాబ్దంలో వైకల్యం చేరికపై ఐక్యరాజ్యసమితి వ్యవస్థకు అత్యున్నత స్థాయి నిబద్ధత, దృష్టి ఏర్పాటు చేయడం లక్ష్యంగా ఐక్యరాజ్యసమితి పెట్టుకుంది. వికలాంగుల హక్కుల అమలు కోసం ఒక సంస్థాగత వ్యవస్థ ఏర్పాటు చేయడం, సుస్థిర అభివృద్ధి కోసం ఐక్యరాజ్య సమితి ఒక ప్రణాళిక సిద్ధం చేసింది. అంతర్జాతీయ మానవ హక్కుల సాధన,మానవతా దృక్పథంతో వ్యవహరించాలని ఐక్యరాజ్యసమితి సూచించింది.

# తెలంగాణాలో కులగణనపై క్యాబినెట్ తీర్మానం చేయాలి..

## - బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేశ్

హైదరాబాద్ డిసెంబర్ 9 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి గా ఏర్పడిన నూతన తెలంగాణ ప్రభుత్వానికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేష్ శనివారం బాగ్ లింగంపల్లి లోని కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో తెలిపారు..తెలంగాణ ప్రగతి భవన్ ను మహాత్మా జ్యోతిబాపూలే ప్రజా భవన్ గా మార్చినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేసారు..బీసీలకు గత ప్రభుత్వంలో ఎటువంటి ఆర్థిక సహకారం అందకపోవడంతో బీసీలు ఆర్థికంగా, రాజకీయంగా తీవ్ర నష్టాన్ని ఎదుర్కోవాల్సి వచ్చిందని పేర్కొన్నారు.. బీసీల కష్టాలను దూరం చేయడానికి బీసీలకు ప్రత్యేకమైన బడ్జెట్టు ఏర్పాటు చేయాల్సిందిగా బీసీ రాజ్యాధికార సమితి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరుతుందన్నారు. తెలంగాణాలో కులగణనను నిర్వహించడానికి క్యాబినెట్ తీర్మానం చేసి బీహార్ వలే ప్రక్రియను వెంటనే ప్రారంభించాలన్నారు తద్వారా రాబోయే రోజుల్లో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీల అవకాశాలను 42 శాతానికి పెంచుతామన్న కాంగ్రెస్ పార్టీ హామీని అమలు పరచడానికి అనుకూలత ఏర్పడుతుందన్నారు.. బీసీ ఫెడరేషన్లు కార్పొరేషన్లకు సాధించిందనీ , గత ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎత్తిచూపడంలో బీసీ రాజ్యాధికార సమితి ముందున్నదననీ తెలిపారు.. గతంలో తాము చేసిన ప్రజా పోరాటాలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉన్నదనీ , కాంగ్రెస్ హయాంలో కొనసాగే ప్రభుత్వంలో బీసీల ఆకాంక్షలు నెరవేరేలా పాలసీల రూపకల్పనకు సంపూర్ణంగా సహకరిస్తామని దాసు సురేష్ తెలిపారు.. చేతివృత్తి ,కులవృత్తిదారులకు,శ్రామిక జీవులకు ప్రభుత్వం పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండాలని కోరారు.ప్రతి కొత్త జిల్లాలో బీసీ సాధికారత భవనాలను ఏర్పాటు చేయాలని కోరారు.. ఈ కార్యక్రమంలో బీసీ రాజ్యాధికా సమితి గ్రేటర్ హైదరాబాద్ మహిళా అధ్యక్షురాలు బండారు పద్మావతి, మీడియా కన్వీనర్ మారేపల్లి లక్ష్మణ్ ,ప్రధాన కార్యదర్శి గోశిక స్వప్న ,వర్కింగ్ ప్రెసిడెంట్ పారసాని దుర్గేష్, మహిళా సెక్రటరీ శ్రీలత, కేంద్ర కమిటీ సభ్యులు బండారు బైద్యనాథ్, సీనియర్ మాజీ వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ వంగ నర్సింహులు యాదవ్,కోషిగ అనికేత్ ,కామిశెట్టి కృష్ణ , దాసు బలరాం, ఎస్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు..

# ఖేలో ఇండియా పారా గేమ్స్ సమయంలో పూర్తి స్థాయిలో వైద్య సదుపాయాలు అందుబాటులోకి...

న్యూఢిల్లీ, డిసెంబర్ 9:ఖేలో ఇండియా పారా గేమ్స్ సమయంలో అథ్లెట్లు, ఈవెంట్ కి సంబంధించి సంస్థాగత మద్దతులో భాగంగా సమగ్ర వైద్య కవరేజీని అందుకుంటారు. కవరేజీలో అత్యవసర వైద్య సేవలు, ఆన్-సైట్ మెడికల్ టీమ్‌లు, అవసరమైన ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలు అందుబాటులో ఉంటాయి.

నేషనల్ సెంటర్ ఆఫ్ స్పోర్ట్స్ సైన్స్ అండ్ రీసెర్చ్ (ఎన్సిఎస్ఎస్ఆర్) డిసెంబర్ 10 నుంచి 17 వరకు న్యూఢిల్లీలో జరిగే ఖేలో ఇండియా పారా గేమ్స్ కోసం విభిన్న వైద్య పరిస్థితుల నిర్వహణలో శిక్షణ పొందిన నిపుణులను నియమించింది.

పారా అథ్లెట్లకు వారి ప్రత్యేక అవసరాలు, సవాళ్ల కారణంగా తరచుగా ప్రత్యేకమైన, సున్నితమైన వైద్య సంరక్షణ అవసరమవుతుంది. ఏదైనా ఊహించని పరిస్థితిని ఎదుర్కోవడానికి వైద్య సౌకర్యాలు విస్తారంగా అందుబాటులో ఉంచారు అధికారులు.

ఎన్సిఎస్ఎస్ఆర్, స్పోర్ట్స్ సైన్సెస్, స్పోర్ట్స్ మెడిసిన్‌పై దృష్టి సారించి ఎలైట్ అథ్లెట్ల అధిక పనితీరుకు సంబంధించి ఉన్నత స్థాయి పరిశోధన, విద్య, ఆవిష్కరణలకు మద్దతు ఇస్తుంది.

"పాల్గొనే పారా అథ్లెట్లందరూ సురక్షితంగా పోటీలో ఉండేలా, ఏవైనా ఆరోగ్య సమస్యలను పరిష్కరించడానికి అవసరమైన వైద్య సహాయాన్ని పొందేలా స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా, యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖలోని ఖేలో ఇండియా విభాగం తరపున ఎన్సిఎస్ఎస్ఆర్ ద్వారా సాధ్యమయ్యే అన్ని చర్యలు చేపట్టారుని ఆ సంస్థ డైరెక్టర్-ఇన్-ఛార్జ్ కల్నల్ బిభు నాయక్ పేర్కొన్నారు.

వారి ప్రత్యేక అవసరాలు, సవాళ్ల కారణంగా అవసరమైన ప్రత్యేక వైద్య సంరక్షణను దృష్టిలో ఉంచుకుని ఆటల కోసం సమగ్ర వైద్య కవరేజ్ ఉంటుందని ఆయన అన్నారు.

మెడికల్ కవర్ ప్లాన్‌లో ఫీల్డ్ ఆఫ్ ప్లేలో అంకితమైన సహాయక సిబ్బంది కూడా ఉంటారని , ప్రతి వేదిక వైద్య కేంద్రాలలో పునరుజ్జీవన గదులు, స్థిరీకరణ గదుల ఏర్పాటుతో పాటు తక్షణ తరలింపు కోసం ఖేలో ఇండియా పారా గేమ్స్ వేదిక వద్ద తగిన సంఖ్యలో ఏఎల్ఎన్, బిఎల్ఎన్ అంబులెన్స్‌లను కలిగి ఉంటుంది. సమీపంలోని తృతీయ సంరక్షణ వైద్య కేంద్రానికి అనుసంధానం అవుతుంది.

ఎయిమ్స్ ట్రామా సెంటర్, లోక్ నాయక్ జయ్ ప్రకాష్ హాస్పిటల్, సఫ్దర్‌జంగ్ హాస్పిటల్‌లోని స్పోర్ట్స్ ఇంజూరీ సెంటర్, రామ్ మనోహర్ లోహియా హాస్పిటల్ వంటి ప్రధాన ఆసుపత్రులతో ఒప్పందం ప్రకారం, తక్షణ వైద్య అత్యవసర సేవలతో పాటు ఇమేజింగ్ సౌకర్యాలు ఉండేలా చూసుకోవడం జరిగింది. ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో పోటీదారుల కోసం 50 పడకల ఐసీయూ ప్రత్యేక సదుపాయాన్ని లోక్ నాయక్ జయ ప్రకాష్ హాస్పిటల్ ఏర్పాటు చేసింది.

హోలిస్టిక్ మెడికల్ కవరేజీని అందించే బాధ్యతను అప్పగించిన వైద్య సిబ్బందికి ఎలాంటి ఆకస్మిక పరిస్థితిని ఎదుర్కోవడానికి తగిన శిక్షణ ఇవ్వబడింది. ఖేలో ఇండియా పారా గేమ్స్ సమయంలో ఫుడ్ మెనూ కూడా పారా అథ్లెట్ల ప్రత్యేకమైన పోషకాహార అవసరాలను తీర్చడానికి స్పోర్ట్స్ అథారిటీ అఫ్ ఇండియా స్పోర్ట్స్ న్యూట్రిషనిస్ట్‌లచే ప్రణాళిక చేశారు. వైద్య అధికారులు, నర్సింగ్ సహాయకులు, ఫిజియోథెరపిస్ట్‌లు, సైకాలజిస్టులు, పోషకాహార నిపుణులు సహా కనీసం 60 మంది సిబ్బందిని నియమించారు. క్రీడలకు ఏఒఔ స్టేడియం, ఎఉ స్టేడియం, డాక్టర్ కర్ణి సింగ్ షూటింగ్ రేంజ్ వేదికలుగా ఉంటాయి.

# కాంగ్రెస్ ప్రభుత్వం బాక్సర్ నిఖత్ జరీన్ ను ప్రోత్సహించడం అభినందనీయం

## -తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ కరాటే డో ఉపాధ్యక్షుడు అబ్దుల్ మన్నాన్

## -నిఖత్ జరీన్ 2 కోట్ల ప్రోత్సాహకం ఇవ్వడంపై హర్షం

రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 9:(నేటినిజం ప్రతినిధి): కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడాకారిని నిఖత్ జరీన్ ప్రోత్సహించడంఅభినందనీయమని తెలంగాణ ఆఫ్ స్పోర్ట్స్ కరాటే డో ఉపాధ్యక్షుడు అబ్దుల్ మన్నాన్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి చెందిన స్టార్ బాక్సర్ నిఖత్ జరీన్ కు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కాగానే 2 కోట్ల రూపాయలు ప్రోత్సాహకం అందజేస్తామని చెప్పినట్లుగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పదవి చేపట్టిన 3వ రోజు అసెంబ్లీలో ఎమ్మెల్యేల ప్రమాణస్వీకారం అయిపోగానే నిఖత్ జరీన్ కు ప్రభుత్వం నుండి 2 కోట్ల రూపాయలు ప్రోత్సాహకం అందజేయడం పట్ల మన్నాన్ హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 3 రోజులలో ఒక క్రీడాకారిణిని సత్కరించి, ప్రోత్సాహకం అందజోయడం గొప్ప విషయమని, ఇదే విధం గా గ్రామీణ ప్రాంతాలలో క్రీడలను ప్రోత్సహించి, క్రీడాకారులను జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించేం దుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. బాక్సర్ నికాత్ జరీనా ప్రోత్సాహకం అందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# నిర్మల జగ్గారెడ్డి ఆధ్వర్యంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

సంగారెడ్డి, డిసెంబర్ 9: సంగారెడ్డి డీసీసీ నిర్మల జగ్గారెడ్డి ఆధ్వర్యంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు జరిగాయి. కార్యకర్తల నడుమ కేక్ కట్ చేసి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారెంటీలలో ఒకటైన మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణాన్ని మరియు ఆరోగ్యశ్రీ పథకాన్ని సోనియా గాంధీ జన్మదినాన ప్రారంభించడం జరిగింది అని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన సందర్భంగా మహిళలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా వేడుకలు జరుపుకున్నారు. కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన 6 గ్యారెంటీలలో అన్ని కూడా త్వరలోనే అమలు చేస్తారని నిర్మల జగ్గారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకులు, మహిళలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# గెలిచే అభ్యర్థులకే టిక్కెట్స్ .. తేల్చి చెప్పిన చంద్రబాబు..

## -పనితీరు బాగోలేకుంటే తోకలు కత్తిరిస్తా

## -ఎంత పెద్ద నాయకుడికైనా గెలిచే సత్తా ఉంటే టిక్కెట్

## -ఎన్నికలు ఎప్పుడొచ్చినా రెడీ

## -అలసత్వం ప్రదర్శిస్తే నష్టపోయేది మీరే

అమరావతి, డిసెంబర్ 9:వచ్చే ఎన్నికలలో గెలిచే అభ్యర్థులకే సీట్లు ఇస్తానని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు తేల్చి చెప్పారు.. వివిధ రూపాలలో సేకరించిన సమాచారం అధారంగా గెలుపు గుర్రాలపై తాను మొగ్గుచూపుతానని పేర్కొన్నారు.. ఒంగోలులో నేడు ఉమ్మడి ప్రకాశం జిల్లా నేతలతో ఆయన భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నాయకుల పనితీరు బాగాలేకపోతే ఉపేక్షించేది లేదన్నారు. పనితీరు బాగాలేకుంటే ప్రత్యామ్నాయం చూపించి పక్కన పెడతానన్నారు. ఎన్నికలు ఎప్పుడొచ్చినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఓట్ల అవకతవకల విషయాన్ని ఇన్‌ఛార్జ్‌లు బాధ్యతగా తీసుకోవాలని కోరారు. అన్నీ పార్టీ అధిష్ఠానం చూసుకుంటుందనే అలసత్వం వద్దు" అని పార్టీ నేతలకు చంద్రబాబు సూచించారు. అలాగే రాష్ట్ర ప్రజలకు టిటిపి అవసరం ఎంతో ఉందని అన్నారు.




# రూ. 7.95 లక్షల సీఎం సహాయ నిధి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే

అమరావతి, డిసెంబర్ 9:కదిరి శాసనసభ్యులు డాక్టర్ పి వి సిద్దా రెడ్డి కార్యాలయం నందు శాసనసభ్యులు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి విడుదలైన రూ. 7.95 లక్షల రూపాయల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సహాయ నిధి నుండి ఆరోగ్యశ్రీలో కవర్ కానటువంటి వివిధ జబ్బులతో బాధపడుతూ ప్రైవేటు ఆసుపత్రి నందు చికిత్స తీసుకొన్న వారికి నేడు రూ.7.95 లక్షల రూపాయల చెక్కులను లబ్ధిదారులకు అందజేయడం జరిగిందన్నారు. దివంగత మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వైద్యానికి అత్యంత ప్రాధాన్యతను ఇచ్చి ప్రతి పేద వారికి కార్పొరేట్ అందించడమే లక్ష్యంగా ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు. ఈ పథకం ఎంతో మంది పేదవారి ప్రాణాలను కాపాడగలిగిందన్నారు. తన తండ్రి అడుగుజాడల్లో జగన్మోహన్ రెడ్డి నడుస్తూ రూ.1000 రూపాయలకు పైబడిన ప్రతి జబ్బుకు ఆరోగ్యశ్రీ వర్తింపజేస్తూ పేదవారి ఆరోగ్యానికి భరోసా ఇచ్చారన్నారు. పేదవారికి అండగా ఉండే జగన్మోహన్ రెడ్డి కి ప్రజలందరి తరపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి పెంపుతో పేద కుటుంబాలకు మేలు

## -జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

## -మహాలక్ష్మి పథకాన్ని ప్రారంభించిన కలెక్టర్

రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 9:(నేటినిజం ప్రతినిధి): రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్య సహాయం పరిమితి రూ.5 లక్షల నుండి రూ.10 లక్షలకు పెంపుతో పేద కుటుంబాలకు మేలు జరుగుతుందని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. హైదరాబాద్ లో సిఎం శ్రీ రేవంత్ రెడ్డిమహాలక్ష్మి, చేయూత పథకాలకు ప్రారంభించిన అనంతరం రాజన్న సిరిసిల్ల జిల్లాలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యానికి నిర్దేశించిన మహాలక్ష్మి పథకాన్ని సిరిసిల్లలో డా.బి ఆర్ అంబేద్కర్ కూడలి లో, ఆరోగ్య శ్రీ పరిమితిని రూ. 10 లక్షలకు పెంచే చేయూత పథకాన్ని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లో శనివారం కలెక్టర్ అనురాగ్ జయంతి లాంఛనంగా ప్రారంభించారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కోసం జీరో చార్జీ టికెట్‌ను , ఆరోగ్య శ్రీ లోగో, పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని రాజీవ్ ఆరోగ్యశ్రీ ఎంపానల్డ్ ఆసుపత్రుల్లో రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్య సహాయం పరిమితి పెంపు అమలులోకి వస్తుందన్నారు. ఆరోగ్యశ్రీ కింద ఒక ఫ్యామిలీకి రూ.10 లక్షల వరకు వైద్య సహాయం అందించడానికి ప్రభుత్వం తీసుకున్న ఇంపార్టెంట్ స్టెప్ తో ఆరోగ్యశ్రీ ఎంపానల్డ్ ఆసుపత్రుల్లో రూ.10 లక్షల వరకు చికిత్సలు ఉచితంగా లభిస్తాయని చెప్పారు. ఈ రోజు సంతోషకరమైన రోజని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ పథకం కింద రాజన్న సిరిసిల్ల జిల్లాలోని 1,73,974 పేద కుటుంబాలకు లబ్ధి చేకూరనుందన్నారు. మహిళలకు పల్లె వెలుగు , ఎక్స్ప్రెస్ ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యానికి నిర్దేశించిన మహాలక్ష్మి పథకం మంచి పథకమని, మహిళా సాధికారిత దోహదం చేస్తుందన్నారు.ముఖ్యంగా పేద మహిళలకు ప్రయాణ ఆర్థిక భారం తగ్గుతుందన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మహిళా ప్రయాణికులతో కలిసి ఆర్టీసీ బస్సులో అంబేద్కర్ కూడలి నుండి రగుడు వరకు బస్సులో ప్రయాణించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళా చక్రపాణి , జిల్లా రవాణా అధికారి కొండల్ రావు, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ ఏ సుమన్ మోహన్ రావు, జిల్లా ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ మురళీధర్ రావు, జిల్లా ఆస్పత్రి ఆర్ఎంవో సిహెచ్ సంతోష్, జిల్లా ఆరోగ్యశ్రీ టీం లీడర్ తిరుపతి, సిరిసిల్ల డిపో మేనేజర్ ఎన్ మనోహర్, ట్రాఫిక్ ఇంచార్జి ఎల్ సారయ్య, మెకానికల్ ఇంచార్జి ఎకె ఖాన్, ప్రోగ్రాం ఆఫీసర్స్, డాక్టర్స్, పారామెడికల్ సిబ్బంది, ఏ సుమన్ మోహన్ రావు, నర్సింగ్ స్టూడెంట్స్, ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కంటకాపల్లి రైల్వే ప్రమాదం మానవ తప్పిదమే -కేంద్రమంత్రి అశ్వనీ వైష్ణవ్

న్యూఢిల్లీ, డిసెంబర్ 9:కంటకాపల్లి రైల్వే ప్రమాదం మానవ తప్పిదమేనని రైల్వే శాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్ వెల్లడించారు.. సింహాచలం రైల్వేస్టేషన్ అభివృద్ధి పనులకు కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ శనివారం ప్రారంభించారు. అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్‌లో రూ.20 కోట్లతో రైల్వే శాఖ సింహాచలం స్టేషన్ అభివృద్ధి పనులను చేపట్టింది. ఈ సందర్భంగా రైల్వే మంత్రి మాట్లాడుతూ విజయనగరం జిల్లా కంటకాపల్లి రైల్వే ప్రమాదం మానవ తప్పిదం వల్లే జరిగిందన్నారు. ఈ ఘటనపై ఇంకా విచారణ కొనసాగుతోందని చెప్పారు.

'త్వరలో మరిన్ని వందే భారత్ రైళ్ళు పట్టాలెక్కనున్నాయి. వారానికి ఒక వందే భారత్ రైలు నిర్మాణం జరుగుతోంది. రైల్వేలను రాజకీయాలతో ముడిపెట్టి చూడొద్దు. ఏపీలో రైల్వేల అభివృద్ధి కోసం 8వేల 406కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నాం. భూ కేటాయింపు కోసం రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలి. దేశంలో 5జీ మొబైల్ సర్వీసుల విస్తరణ చాలా వేగంగా జరుగుతోంది. దీపావళి నాటికి బీఎస్ఎన్ఎల్ 5జీ సేవలు అందుబాటులోకి వస్తాయి. నాలుగువేల నూతన సెల్ ఫోన్ టవర్లు ఏర్పాటవుతున్నాయి. ఇందులో ఎక్కువ ఉత్తరాంధ్రలోనే నిర్మాణం జరుగుతున్నాయి'అని అశ్వినీ వైష్ణవ్ తెలిపారు.

# ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

హైదరాబాద్, డిసెంబర్ 9:రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్దేవ్ పల్లి డివిజన్ అరంఘర్ చౌరస్తాలో ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా కేక్‌ను కట్ చేసి పరస్పర శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

ఈ వేడుకలలో మణికొండ మున్సిపల్ చైర్మన్ కస్తూరి నరేందర్, డివిజన్ అధ్యక్షులు ధనుంజయ్, ఇతర నాయకులు కరుణాకర్, బాలరాజు, ఖలీద్, శ్యామ్, డేవిడ్, తాజుద్దీన్ ,ఇస్మాయిల్, కౌన్సిలర్ లక్ష్మీనారాయణ, కో ఆప్షన్ సభ్యులు అహ్మద్ షా ఖాన్, జితేందర్, కిరణ్ కుమార్, ముత్యాలు, హరిరత్నం రెడ్డి, కస్తూరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంధన సామర్థ్యాన్ని పెంపొందించేందుకు చర్యలు అమలు చేస్తున్న భారతీయ రైల్వే

న్యూఢిల్లీ, డిసెంబర్ 9:ఇంధన వినియోగాన్ని తగ్గించడానికి, సామర్థ్యాన్ని పెంపొందించడానికి భారత రైల్వే శాఖ చర్యలు అమలు చేస్తోంది. పరికరాలు, ఉపకరణాల శక్తి సామర్థ్యాన్ని పెంపొందించడానికి స్థిరమైన భవనాలు, క్లౌడ్ ఆధారిత డేటా పర్యవేక్షణ,నిర్వహణ పోర్టల్ లాంటి కార్యక్రమాలు అమలు చేయడానికి రైల్వే శాఖ సమగ్ర విధానాన్ని రూపొందించి అమలు చేస్తోంది. ఈ విధానం కింద బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియన్సీ (బీఈఈ) 5 స్టార్ గుర్తింపు కలిగిన పరికరాలను రైల్వే శాఖ వినియోగిస్తోంది. ఇంధన పొదుపు, వినియోగాన్ని తగ్గించడం కోసం రైల్వే శాఖ చేపట్టిన కొన్ని చర్యలు క్రింది విధంగా ఉన్నాయి:

-ఎలక్ట్రికల్ మల్టిపుల్ యూనిట్ (ఇఎజ) రైళ్లు, మెయిన్‌లైన్ ఎలక్ట్రికల్ మల్టిపుల్ యూనిట్ (ఓఇఎజ), కోలకతా మెట్రో రేక్‌లు, వందే భారత్ రైళ్లలో రీజెనరేటివ్ బ్రేకింగ్‌తో కూడిన ఇన్సులేటెడ్-గేట్ బైపోలార్ ట్రాన్సిస్టర్ (ఎఇఖ) ఆధారిత 3-ఫేజ్ ప్రొపల్షన్ వ్యవస్థను రైల్వే ప్రవేశపెట్టింది. .

-పునరుత్పత్తి బ్రేకింగ్ సౌకర్యాలతో పూర్తి స్థాయిలో ఎనర్జీ ఎఫెక్టివ్ త్రీ-ఫేజ్ ఎలక్ట్రిక్ లోకో ల ఉత్పత్తి జరుగుతోంది.

- రైల్వే స్టేషన్లు, సర్వీస్ భవనాలు, రైల్వే క్వార్టర్లు, కోచ్‌లు, ఈఎంయులు/మెమో లతో సహా రైల్వే ఇన్‌స్టాలేషన్‌లలో విద్యుత్ వినియోగాన్ని తగ్గించడానికి, మెరుగైన వెలుతురును అందించడానికి ఇంధన సమర్థవంతమైన లైట్ ఎమిటింగ్ డయోడ్ లైటింగ్ వ్యవస్థ ఏర్పాటు

-కోచ్‌లు,భవనాలలో శక్తి సామర్థ్యపు బ్రష్‌లెస్ డైరెక్ట్ కరెంట్ (ఃఒఆఅ) మోటార్ ఫ్యాన్‌లను ఉపయోగించడం.

-పవర్ కార్ల లో డీజిల్ ఇంధన వినియోగాన్ని, శబ్ద వాయు కాలుష్యాన్ని తగ్గించడానికి రైళ్లలో ఎండ్ ఆన్ జనరేషన్ రైళ్లలో హెడ్ ఆన్ జనరేషన్ (ఊూఉ) వ్యవస్థ వినియోగం

-వినియోగ పాయింట్ల వద్ద తరచు ఎనర్జీ ఆడిట్ నిర్వహణ

-కోస్టింగ్, డిజెనరేటివ్ బ్రేకింగ్ సౌకర్యం ఉపయోగించడం, ఒకవేళ యార్డ్ దూరం 15 నిమిషాల కంటే ఎక్కువ ఉంటే ఇంధనాన్ని ఆదా చేయడం కోసం ఎలక్ట్రిక్ లోకో బ్లోయర్‌లను స్విచ్ ఆఫ్ చేయడం లాంటి అంశాలపై , లోకో పైలట్‌లకు కౌన్సెలింగ్

-డ్రైవింగ్ టెక్నిక్ , మెరుగైన రోడ్ లెర్నింగ్ ద్వారా మెరుగైన శక్తి/ఇంధన సామర్థ్యాన్ని సాధించడానికి శక్తి/ఇంధనాన్ని ఆదా చేయడం కోసం లోకోమోటివ్ పైలట్‌లకు ప్రారంభ శిక్షణ సమయం, ప్రమోషనల్ ట్రైనింగ్ , రిఫ్రెషర్ కోర్సుల సమయంలో శిక్షణ

-ఆయిల్ కూలింగ్ బ్లోవర్ , ట్రాక్షన్ మోటార్ బ్లోవర్ స్కావెంజ్ ట్రాక్షన్ మోటార్ బ్లోవర్ కి విద్యుత్ సరఫరా సాఫ్ట్‌వేర్ లాజిక్ ద్వారా నిలిపి వేసే త్రీ ఫేజ్ లోకోమోటివ్‌లపై ఇంధన ఆదా మోడ్‌ను అందించడానికి మార్గదర్శకాలు జారీ 10. ఇంధనాన్ని ఆదా చేయడానికి లైట్ లోడ్‌లను లాగుతున్న మల్టీ యూనిట్ల ట్రైలింగ్ లోకోమోటివ్‌లు తొలగించబడ్డాయి.

-ఎల్హెచ్బీ కోచ్‌ల నిర్వహణ, పరీక్ష కోసం వాషింగ్/సిక్ లైన్‌ల వద్ద 750వి బాహ్య విద్యుత్ సరఫరాను అందించడం.

-ఇంధన సామర్థ్యాన్ని మెరుగుపరచడం కోసం బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియెన్సీ ద్వారా పెర్ఫార్మ్, అచీవ్ అండ్ ట్రేడ్ లో భాగంగా భారతీయ రైల్వే శాఖ కార్యక్రమాలు అమలు చేస్తోంది.

-హై టెన్షన్/లో టెన్షన్ ప్యానెళ్లలో ఆటోమేటిక్ పవర్ ఫ్యాక్టర్ కంట్రోల్ ప్యానెళ్ల ఏర్పాటు.

-రైలు సేవలు/ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా స్టేషన్లలో ఆటోమేటిక్ ప్లాట్‌ఫారమ్ లైటింగ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌ను ఉపయోగించడం.

-ఇంధన పొదుపు కోసం సమీపంలోని యూనిటీ పవర్ ఫ్యాక్టర్‌ను నిర్వహించడానికి ట్రాక్షన్ సబ్-స్టేషన్‌లలో కెపాసిటర్ బ్యాంక్‌లను ఉపయోగించడం.

-రైల్వే స్టేషన్‌ల హై మాస్ట్ టవర్ లైటింగ్‌లు/స్ట్రీట్ లైటింగ్/సర్క్యులేటింగ్ ఏరియాపై టైమర్‌ల ఉపయోగం.

-సంప్రదాయ గీజర్‌ల స్థానములో సోలార్ గీజర్‌ల ఏర్పాటు

ఇంధన సంరక్షణ కోసం అమలు జరుగుతున్న చర్యలను రైల్వే బోర్డుతో సహా జోనల్ రైల్వే/ఉత్పత్తి యూనిట్లు క్రమం తప్పకుండా పర్యవేక్షిస్తాయి. దీనికి సంబంధించి డివిజన్లు,వర్క్‌షాప్‌లలోని ప్రధాన లోడ్ కేంద్రాల శక్తి వినియోగం సాధారణ తనిఖీ, పర్యవేక్షణ చర్యలు అమలు జరుగుతున్నాయి.

రైల్వే, కమ్యూనికేషన్, ఎలక్ట్రానిక్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రి శ్రీ అశ్వినీ వైష్ణవ్ ఈరోజు రాజ్యసభలో ఒక ప్రశ్నకు లిఖితపూర్వకంగా ఇచ్చిన సమాధానంలో ఈ సమాచారాన్ని అందించారు.

# ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు



ఖమ్మం, డిసెంబర్ 9:(నేటి నిజం ప్రతినిధి): ఖమ్మం నగరం బైపాస్ రోడ్ లోని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు క్యాంప్ ఆఫీస్ నందు ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు కాంగ్రెస్ పార్టీ అధినేత్రి. సోనియా గాంధీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని తుమ్మల క్యాంప్ ఆఫీస్ లో ఖమ్మం పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్పొరేటర్లు జిల్లా నాయకులతో పాటు కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియమ్మకు కృతజ్ఞతలు తెలుపుతూ పుట్టినరోజు వేడుకలను నిర్వహించి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జావిద్, రైతు సంఘం నాయకులు నల్లమల్ల వెంకటేశ్వరరావు, మేకల మల్లి బాబు, కమర్తపు మురళి, చావా నారాయణ రావు, సైదు బాబు, దుద్దుకురి వెంకటేశ్వర్లు, మలీదు వెంకటేశ్వర్లు, ఎండీ రఫీదా బేగం, వడ్డబోయిన నరసింహారావు, ముక్తార్, నల్లమల్ల ఆనంద్, కల్లుకుంట్ల గోపాల్, బిక్షపతి రాథోడ్, అశ్రీఫ్ తో పాటు పట్టణ కాంగ్రెస్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# రైతు బంధు ఎప్పుడిస్తారు?

## వడ్లను బోనస్‌తో ఎప్పుడు కొంటారు -సీఎం రేవంత్‌ను ప్రశ్నించిన హరీష్ రావు

హైదరాబాద్, డిసెంబర్ 9: పెంచిన రైతు బంధును చెల్లింపు ఎప్పుడో.., రూ.500 బోనస్ తో వడ్లను ఎప్పుడు కొంటారో చెప్పాలంటూ రేవంత్ రెడ్డి సర్కార్ ప్రశ్నించారు మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు.. ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం ఆయన అసెంబ్లీ మీడియా పాయింటు వద్ద మాట్లాడుతూ, ఎన్నికల తమరు చేసిన వాగ్దానాల ప్రకారం అధికారంలోకి వచ్చాక డిసెంబర్ 9వ తేదీన రైతు బంధు కింద రూ. 15 వేలు ఇస్తామని చెప్పారు.. ఎప్పుడు రైతు బంధు ఇస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు.

వడ్లు అమ్ముకొకండి.. తాము బోనస్‌తో వడ్లు కొనుగోలు చేస్తామని కాంగ్రెస్ నేతలు ఎన్నికల ప్రచారంలో చెప్పారు. అధికారంలోకి వచ్చారు.. రూ. 500 బోనస్‌తో వడ్లు ఎప్పుడు కొంటారో చెప్పాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా మిగ్‌జాం తుపాను కారణంగా కొన్ని చోట్ల వడ్లు తడిశాయని, అలాంటి రైతులను ఆదుకోవాలని కోరారు. రైతాంగం అంతా రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం కోసం వేచి చూస్తోందని తెలిపారు.

# తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో సీఎం జగన్ పర్యటన..

అమరావతి, డిసెంబర్ 9: తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో ఏపీ సీఎం జగన్ క్షేత్రస్థాయి పర్యటించనున్నారు. సీఎం జగన్ మోహన్ రెడ్డి ఇవాళ తిరుపతి, బాపట్ల జిల్లాల్లో పర్యటించనున్నారు.

ఉదయం తాడేపల్లి నివాసం నుంచి బయలుదేరనున్న సీఎం జగన్ తిరుపతి జిల్లా వాకాడు మండలం బాలిరెడ్డి పాలెం వద్ద స్వర్ణముఖి నది కట్ట తెగి నష్టపోయిన ప్రాంతాల్లో పర్యటిస్తారు. గ్రామస్థులు, తుపాను బాధితులతో నేరుగా మాట్లాడనున్నారు. అనంతరం బాపట్ల జిల్లా మరుప్రోలువారి పాలెంకు చేరుకోనున్నారు. తుపాను కారణంగా నష్టపోయిన పంటలను పరిశీలిస్తారు. రైతులకు సీఎం భరోసా కల్పించనున్నారు.

# ఐటీ దాడుల్లో బయటపడుతున్న నోట్ల గుట్టలు.. ఇప్పటివరకు రూ.290 కోట్లు స్వాధీనం

న్యూఢిల్లీ, డిసెంబర్ 9: దేశంలోని వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న ఐటీ దాడుల్లో నోట్ల గుట్టలు బయట పడుతన్నాయి. ఒడిశా, జార్ఖండ్ లలోని డిస్టిలరీ గ్రూప్, దాని అనుబంధ సంస్థలపై ఆదాయపు పన్ను శాఖ అధికారులు దాడులు చేశారు. ఈ దాడుల్లో రూ.290 కోట్లు పట్టుబడ్డాయి. ఒక్క ఆపరేషన్లోనే ఇంత నల్లధనం పట్టుబడటం దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది.

నోట్ల లెక్కింపు కోసం ఇవాళ ఐటీ శాఖ 40 యంత్రాలను వినియోగించింది. పట్టుబడిన డబ్బును ప్రభుత్వ బ్యాంకులకు తరలించే ఏర్పాటు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. వివిధ కంపెనీ అధికారులు, ప్రమేయం ఉన్న ఇతర వ్యక్తుల స్టేట్‌మెంట్‌లను రికార్డ్ చేస్తున్నారు.

జార్ఖండ్ కి చెందిన కాంగ్రెస్ నేత, రాజ్యసభ సభ్యుడు ధీరజ్ ప్రసాద్ సాహూ ఇంటిని కూడా ఐటీ అధికారులు తనిఖీ చేశారు. నగదు లెక్కింపు ఇవాళ్టితో ముగియనుంది. ఒడిశాలోని లిక్కర్ డిస్టిలరీ గ్రూపులపై ఐటీ శాఖ కఠినంగా వ్యవహరిస్తోంది.బొలంగీర్ జిల్లాలోని సుదాపరాలో మద్యం తయారు చేస్తున్న కొందరి నివాసం నుండి శనివారం 20 బ్యాగ్ ల నగదు స్వాధీనం చేసుకున్నారు.

# శ్రీకాకుళం జిల్లాలో ఫుడ్ పాయిజన్..

అమరావతి, డిసెంబర్ 9:ఫుడ్ పాయిజన్ కారణంగా ఒకరు మృతిచెందగా, మరో ఆరుగురు తీవ్ర అస్వస్థతకు గురైన ఘటన శ్రీకాకుళం జిల్లాలో తీవ్ర కలకలం సృష్టించింది. ఓ వివాహ వేడుకకు ఏర్పాటు చేసిన విందులో ఫుడ్ పాయిజన్ అయిందని తెలుస్తోంది.

ఈ ఘటనలో ఒకరు మృత్యువాత పడగా మరో ఆరుగురు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. మందస మండలం నల్లబొడ్లూరులో ఈ విషాద ఘటన చోటుచేసుకుంది. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న పోలీసులు ఫుడ్ పాయిజన్ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# శ్రీవారి సేవలో లాలూ ప్రసాద్ యాదవ్

తిరుపతి, డిసెంబర్ 9:ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్‌యాదవ్ శనివారం తిరుమల లోని శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. లాలు ప్రసాద్ యాదవ్ తో పాటు మాజీ ముఖ్యమంత్రి రబ్రిదేవి, కుమారుడు తేజస్వి యాదవ్, కుటుంబ సభ్యులు శ్రీవారి దర్శనంలో పాల్గొన్నారు. స్వామి వారి దర్శనం అనంతరం హుండీలో కానుకలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అంతకు ముందు

తిరుమలకు చేరుకున్న ఆయనకు ఆలయ మర్యాదల ప్రకారం టీటీడీ అధికారులు, అర్చకులు స్వాగతం పలికారు . పూజల అనంతరం తీర్థప్రసాదాలను అందజేశారు.

# భారీ అగ్నిప్రమాదం.. రూ.100 కోట్ల ఆస్తి నష్టం

న్యూఢిల్లీ, డిసెంబర్ 9:తమిళనాడు రాష్ట్రంలో భారీ అగ్నిప్రమాదం జరిగింది. ఉత్తర చెన్నైలోని మనాలి సమీపంలోని వైకాడు ప్రాంతంలోని సబ్బు పొడి గోదాములో ఇవాళ ఉదయం భారీ ఎత్తున అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. ఈప్రమాదంలో దాదాపు 100 కోట్ల రూపాయల విలువైన వస్తువులు నష్టపోయాయి. వెంటనే ఆరు అగ్నిమాపక యంత్రాలు సంఘటన స్థలానికి చేరుకుని మంటలను ఆర్పుతున్నాయి. గత ఐదు గంటలుగా మంటలను అదుపు చేసేందుకు అగ్నిమాపక అధికారులు ప్రయత్నం చేస్తున్నారు.

# జమ్మూలోని విద్యార్థుల నేతృత్వంలో 4ఈ వేవ్ పేరుతో ప్రారంభమైన నేషనల్ మూవ్‌మెంట్ ఫర్ ఎనర్జీ కన్జర్వేషన్

న్యూఢిల్లీ, డిసెంబర్ 9:విద్యార్థుల నేతృత్వంలోని నేషనల్ మూవ్‌మెంట్ ఫర్ ఎనర్జీ కన్జర్వేషన్ 4ఈ వేవ్‌ను కేంద్ర విద్యుత్ మరియు నవీన ఉ పునరుత్పాదక ఇంధన మంత్రి శ్రీ ఆర్. కె. సింగ్ ప్రారంభించారు. కార్యక్రమంలో జమ్మూ ఉ కాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ శ్రీ మనోజ్ సిన్హా పాల్గొన్నారు. లెఫ్టినెంట్ గవర్నర్ నిన్న డిసెంబరు 7, 2023న ఢిల్లీలో మంత్రిని కలిసినప్పుడు ఈ ఉద్యమం ప్రారంభించబడింది.

ఈ ఉద్యమం స్థిరమైన అభ్యాసాలను ప్రోత్సహించడానికి మరియు శక్తిని ఆదా చేయడానికి వ్యక్తులు మరియు సంఘాలలో బాధ్యతాయుత భావాన్ని కలిగించడానికి కృషి చేస్తుంది.పర్యావరణ అనుకూలత: పర్యా వరణ అనుకూలమైన ఇంధన-పొదుపు పద్ధతులను ప్రోత్సహించడం ఆర్థిక వ్యవస్థ వ్యక్తులు మరియు సంఘాలకు ఆర్థిక ప్రయోజనాలకు దారితీసే శక్తి-పొదుపు పరిష్కారాలను నొక్కి చెప్పడం విద్య ఇంధన పొదుపు పద్ధతులు మరియు వాటి ప్రాముఖ్యత గురించి ప్రజలకు అవగాహన కల్పించడంపై దృష్టి సారించడంసాధికారత: శక్తిని ఆదా చేయడంలో చురుకైన పాత్రలు పోషించడానికి వ్యక్తులు మరియు సంఘాలను శక్తివంతం చేయడం

జమ్మూలోని గవర్నమెంట్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ ఉ టెక్నాలజీ (జిసిఈటి) విద్యార్థుల నుండి ఈ కార్యక్రమం ప్రారంభమయింది. యువత నేతృత్వంలోని ఉద్యమం, జెఉకె పవర్ డెవలప్‌మెంట్ డిపార్ట్‌మెంట్, జెఉకె ప్రభుత్వం మరియు బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియెన్సీ (బీఈఈ), భారత ప్రభుత్వ ఇంధన మంత్రిత్వశాఖ మద్దతుతో ప్రారంభించబడింది. ఇంధన పరిరక్షణలో సహకారానికి దేశవ్యాప్తంగా వ్యక్తులను ప్రభుత్వం ఆహ్వానిస్తుంది.

ఈ సందర్భంగా ఇంధన పొదుపుకు సంబంధించిన సమాచారం మరియు వనరుల భాగస్వామ్యం కోసం దేశవ్యాప్తంగా పౌరులకు ఇంటరాక్టివ్ ప్లాట్‌ఫారమ్‌ను అందించే ఉద్యమం పోర్టల్‌ను మంత్రి ఆవిష్కరించారు. వినియోగదారులకు స్నేహపూర్వకమైన ఈ పోర్టల్‌కు ఉద్యమంలో ఆన్-బోర్డింగ్ కోసం నమోదు ప్రక్రియ అవసరం. ఇందులో పాల్గొనేవారికి సర్టిఫికేట్‌లు అందించబడతాయి. భారతీయ పౌరులు ఎవరైనా ఈ ప్రచారంలో భాగం కావచ్చు. పాల్గొనేవారు తమ వినియోగ విధానాలకు అనుగుణంగా వ్యక్తిగతీకరించిన ఇంధన-పొదుపు చిట్కాలు, ఇంధన పొదుపులో తాజా పరిణామాలపై ఎప్పటికప్పుడు అప్‌డేట్‌లు మరియు 'ఇ-క్షితిజ్' అనే ఇ-మ్యాగజైన్‌లో ప్రచురణ కోసం శక్తి పొదుపుపై కథనాలను పంచుకోవడానికి డైనమిక్ ప్లాట్‌ఫారమ్‌ను కూడా పొందుతారు. వీటితో పాటు ఈ పోర్టల్ ఇంధన పొదుపుపై దృష్టి సారించే పోటీలను హోస్ట్ చేస్తుంది. వినియోగదారులకు ఇంటరాక్టివ్ అనుభవాన్ని అందిస్తుంది.

ఈ గొప్ప కార్యక్రమం జెఉకె యువత చురుగ్గా పాల్గొన్నందుకు జెఉకె ప్రభుత్వ ఎల్‌జీ ప్రశంసలు వ్యక్తం చేశారు. ఈ చొరవ నేషనల్ కాజ్ ఆఫ్ ఎనర్జీ కన్జర్వేషన్‌ను ప్రోత్సహించడంలో గణనీయంగా దోహదపడుతుందని మరియు మన భూమిని రక్షించడంలో సహాయపడుతుందని తెలిపారు.

హానికరమైన కర్బన ఉద్గారాల ప్రభావాన్ని తగ్గించడానికి మరియు స్థిరమైన ఇంధన భవిష్యత్తుకు మార్గం సుగమం చేయడానికి నిశ్చయమైన నిబద్ధతను 4ఈ వేవ్ ఉద్యమం సూచిస్తుందని విద్యుత్ మంత్రి శ్రీ ఆర్.కె. సింగ్ ఉద్ఘాటించారు. 4ఈ వేవ్ ప్రచారంలో చురుకుగా పాల్గొనడం ద్వారా వ్యక్తులు కార్బన్ ఉద్గారాలను తగ్గించే దిశగా అడుగులు వేయడమే కాకుండా మరింత స్థిరమైన మరియు పర్యావరణ అనుకూల భవిష్యత్తు కోసం ఒక సమిష్టి బాధ్యతను కూడా పెంపొందించుకుంటున్నారు. ఇంధన సంరక్షణ మరియు స్థిరమైన భవిష్యత్తు వైపు ఈ ప్రభావవంతమైన ప్రయాణంలో భాగం కావాలని ఆయన భారతీయ పౌరులందరినీ ఆహ్వానించారు.

ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ, జెఉకె పవర్ డెవలప్‌మెంట్ డిపార్ట్‌మెంట్ శ్రీ హెచ్ రాజేష్ ప్రసాద్ మరియు జెఉకె మరియు సిపిఎస్‌యులకు చెందిన ఇతర సీనియర్ అధికారులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రాష్ట్ర సహాయ మిషన్ కింద వర్క్‌షాప్ నిర్వహించిన నీతి ఆయోగ్

న్యూఢిల్లీ, డిసెంబర్ 9:6 డిసెంబర్ 2023న ఆకాశవాణి భవన్‌లోని రంగ్ భవన్ ఆడిటోరియంలో "ఇంప్రూవింగ్ ది ఇన్నోవేషన్ ఆప్టిట్యూడ్ అండ్ ది పెర్ఫార్మెన్స్ ఆఫ్ స్టేట్స్ అండ్ యూనియన్ టెరిటరీస్" అనే అంశంపై నీతి ఆయోగ్ నేషనల్ వర్క్‌షాప్‌ను నిర్వహించింది. స్టేట్ సపోర్ట్ మిషన్ వర్క్‌షాప్ సిరీస్‌లో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో నీతి ఆయోగ్ వైస్-ఛైర్మన్ శ్రీ సుమన్ బేరీ; నీతి ఆయోగ్ సభ్యుడు డాక్టర్ వి.కె. సరస్వత్ మరియు భారత ప్రభుత్వ ఎర్త్ సైన్సెస్ మినిస్ట్రీ సెక్రటరీ డా.ఎం. రవిచంద్రన్ పాల్గొన్నారు.

రాష్ట్రాలకు వాటి వనరుల పరిమితుల్లో సంక్లిష్టమైన అభివృద్ధి సవాళ్లను పరిష్కరించడంలో సహాయం చేయడానికి నీతి ఆయోగ్ అనేక కార్యక్రమాలకు నాయకత్వం వహించింది. నీతి ఆయోగ్ తన కార్యక్రమాల్లో భాగంగా 'స్టేట్ సపోర్ట్ మిషన్' ద్వారా తన సహకార సమాఖ్య ఆదేశాన్ని ముందుకు తీసుకెళ్లడానికి మరియు వివిధ విభాగాలలో రాష్ట్రాల మధ్య ఉత్తమ పద్ధతులను పంచుకోవడానికి రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాలతో నిమగ్నమై ఉంది.

ఇన్నోవేషన్ ఎల్లప్పుడూ భారతదేశానికి మూలస్తంభంగా ఉంది. గత దశాబ్ద కాలంలో ఇది తన అభివృద్ధి ప్రయాణంలో ముందంజలోకి వచ్చింది. సైన్స్ మరియు ఇన్నోవేషన్ రంగాలలో భారీ పురోగతి దేశం విస్తృతమైన సామాజిక ఆర్థిక లక్ష్యాలను చేరుకోవడంలో సహాయపడింది. అందువల్ల ఈ దశాబ్దంలో భారతదేశ వృద్ధికి మరియు 2047 కోసం భారతదేశ విజన్‌లో కూడా ఆవిష్కరణ కీలకమైన డ్రైవర్‌గా ఉంటుంది. ఈ కార్యక్రమం కింద రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాలు విధానాలను రూపొందించడంలో మరియు ఆవిష్కరణ పర్యావరణ వ్యవస్థను ప్రారంభించడంలో కీలక పాత్ర పోషిస్తాయని భావిస్తున్నారు. ఈ లక్ష్యాన్ని దృష్టిలో ఉంచుకుని వర్క్‌షాప్ తన ఇన్నోవేషన్ ఆప్టిట్యూడ్ మరియు పనితీరును మెరుగుపరచడం లక్ష్యంగా పెట్టుకుంది.

వర్క్‌షాప్‌లోని ముఖ్యాంశాలు:

వర్క్‌షాప్ సెషన్‌లు వ్యూహాలు, సవాళ్లు, నేర్చుకున్న పాఠాలు మరియు ముందుకు వెళ్లే మార్గాన్ని స్పష్టంగా వివరించడానికి రూపొందించబడ్డాయి. వర్క్‌షాప్ ఫలితాలు ఆవిష్కరణ రంగంలో రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాల ఆప్టిట్యూడ్‌ను పెంపొందించడానికి దోహదపడతాయి. వర్క్‌షాప్ ఐదు-ప్యానెల్ సెషన్‌లుగా విభజించబడింది, వీటిలో ప్రతి ఒక్కటి ముఖ్యమైన అంశాలపై చర్చలను కలిగి ఉంటుంది:

"ఇండియన్ స్టేట్స్‌ను ఎంపవర్ చేయడం: విక్షిత్ భారత్ ఏ2047 కోసం ఇన్నోవేషన్ పొటెన్షియల్‌ను ఆవిష్కరించడం."

ప్యానెలిస్ట్‌లలో ఒక ముఖ్యమైన సందేశం ఏమిటంటే భారతదేశం తన రాష్ట్రాల నుండి చురుకైన మరియు సమన్వయ ప్రమేయంతో ఒప్పించే విధానాన్ని అవలంబించాల్సిన అవసరం ఉంది.

"ఇన్నోవేటివ్ స్టేట్స్: షోకేసింగ్ ట్రాన్స్‌ఫార్మేటివ్ జర్నీస్"

ఆవిష్కరణ ఆర్థిక వృద్ధిని ఎలా ఉత్ప్రేరకపరుస్తుంది, జీవన నాణ్యతను ఎలా మెరుగుపరుస్తుంది, ఉద్యోగాల సృష్టిని ఎలా ఉత్తేజపరుస్తుంది మరియు అంతర్జాతీయ వాణిజ్యాన్ని ఎలా మెరుగుపరుస్తుంది అనే అంశంపై చర్చ జరిగింది.

"సహకార ఆవిష్కరణ: సామూహిక వృద్ధికి రాష్ట్రాలు భాగస్వామ్యం"

ఇది ఇన్నోవేషన్ ఎకోసిస్టమ్‌లోని వాటాదారుల మధ్య సహకారం యొక్క అవసరాన్ని బయటపెట్టింది మరియు భాగస్వామ్య నవాళ్లను పరిష్కరించడానికి అంతర్-రాష్ట్ర సహకార ఆవిష్కరణపై ప్రత్యేక దృష్టి పెట్టింది.

"నేర్చుకున్న పాఠాలు మరియు ఇన్నోవేషన్ సక్సెస్ స్టోరీస్ రెప్లికేటింగ్"

ఇది ఇన్నోవేషన్ ఎకోసిస్టమ్‌ను రూపొందించడంలో నేర్చుకున్న కీలక పాఠాలను మరియు ఆ విజయాలను పునరావృతం చేయడంలో సవాళ్లు మరియు పరిష్కారాలను హైలైట్ చేసింది.

"రాష్ట్రాల ఉత్తమ అభ్యాసాల భాగస్వామ్యం"

ఇది రాష్ట్రాలు మరియు కేంద్ర పాలిత ప్రాంతాలు అమలు చేస్తున్న ఉత్తమ అభ్యాసాలను ప్రదర్శించింది. దానితో పాటుగా ఆ పరిష్కారాలను రాష్ట్ర సందర్భంలో పని చేసేందుకు అవలంబించిన అమలు పద్ధతులను ప్రదర్శించింది.

వర్క్‌షాప్ సందర్భంగా నీతి ఆయోగ్ వైస్-ఛైర్మన్ శ్రీ సుమన్ బెరీ "డికేడ్ ఆఫ్ ఇన్నోవేషన్" వంటి కార్యక్రమాల ద్వారా అటల్ ఇన్నోవేషన్ మిషన్ మిలియన్ల మంది విద్యార్థులపై ప్రభావం చూపడంతో ఆవిష్కరణలకు ప్రాధాన్యతనిచ్చిందని వివరించారు. ఐడీఐఎక్స్ మరియు అగ్నితో సహా వివిధ పథకాలు, భారతదేశ ఆర్థిక వృద్ధికి దోహదపడుతున్న రంగాలలో ఆవిష్కరణలను నడిపిస్తాయన్నారు. ఇండియా ఇన్నోవేషన్ ఇండెక్స్ రాష్ట్రాల ఇన్నోవేషన్ సామర్థ్యాన్ని కొలుస్తుందని కర్ణాటక, మహారాష్ట్ర మరియు తెలంగాణ స్థిరంగా మంచి పనితీరును కనబరుస్తున్నాయని ఆయన అన్నారు. భారతదేశ ఆవిష్కరణ పనితీరు 2023లో 40వ ర్యాంక్‌కు చేరుకుంది "న్యూ ఇండియా"ను రూపొందించడంలో ఇన్నోవేషన్ యొక్క కీలక పాత్రను నొక్కి చెప్పింది.

నీతి ఆయోగ్ సభ్యుడు (ఎస్డటీ) డాక్టర్ వి.కె. సరస్వత్ మాట్లాడుతూ..నీతి ఆయోగ్ నాన్-ఐఐటీ/ఎన్ఐటీ విశ్వవిద్యాల యాలు పరిశోధన మరియు అభివృద్ధిలో ఎదుర్కొంటున్న సవాళ్లపై సంప్రదింపుల అధ్యయనాలను నిర్వహిస్తుందని టైర్ 2 మరియు 3 నగరాలపై ప్రధాన దృష్టిని కేంద్రీకరి స్తుందని చెప్పారు. వైస్-ఛాన్సలర్లు మరియు డైరెక్టర్లతో సమావేశాలు మౌలిక సదుపాయాల సమస్యలను అర్థం చేసుకోవడం మరియు విద్యా సంస్థల్లో ఆవిష్కరణలను ప్రోత్సహిం చడం లక్ష్యంగా పెట్టుకున్నాయని చెప్పారు.టీసిఆర్ఎం మ్యాట్రిక్స్ ఫ్రేమ్‌వర్క్ మరియు సమావేశాలలో చర్చలు ముగిశాయి.

# తీరం దాటుతున్న కాంగ్రెస్ తుపాను: గిడుగు

అమరావతి, డిసెంబర్ 9:కాంగ్రెస్ తుపాను తీరం దాటుతోంది. కర్ణాటకలో మొదలైంది? తెలంగాణను తాకింది.. త్వరలోనే ఆంధ్రాకు వస్తుంది' అని పీసీసీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు అన్నారు. ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నంలో మైచాంగ్ తుపాను వల్ల ముంపునకు గురైన పరిపొలాలను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రం విడిపోయిన తరువాత ఐదేళ్లు చంద్రబాబు, నాలుగున్నర సంవత్సరాలకు పైగా జగన్మోహన్ రెడ్డి పాలనలను చూసిన ప్రజలు విసిగిపోయి కాంగ్రెస్ తోనే మేలు జరుగుతుందనే భావనకు వచ్చారని చెప్పారు.రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి మంచి అవకాశాలు ఉన్నాయన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార

# 'ఒక భారత్ చీర వాకథాన్'ని 10 డిసెంబర్‌న ముంబైలో జౌళి మంత్రిత్వ శాఖ నిర్వహించనుంది

న్యూఢిల్లీ, డిసెంబర్ 9:జౌళి మంత్రిత్వ శాఖ దేశంలోనే అతిపెద్ద 'ఒక భారత్ చీర వాకథాన్'ని భారత దేశ ఆర్థిక రాజధాని ముంబైలో ఆదివారం, డిసెంబర్ 10, 2023 లో నిర్వహించనుంది. ఈ కార్యక్రమం భారతదేశంలోని చేనేత చీరల సంస్కృతిని ప్రోత్సహించడం ద్వారా దేశవ్యాప్తంగా మహిళలను వారి ప్రదర్శనకు ఆహ్వానించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఇది చీరలు ధరించే మార్గాలు మరియు తద్వారా భారతదేశాన్ని "భిన్నత్వంలో ఏకత్వం" కలిగిన దేశంగా ప్రదర్శిస్తుంది. ఇది సాంప్రదాయ వస్త్రాల స్ఫూర్తిని కూడా ప్రోత్సహిస్తుంది అలాగే "వోకల్ ఫర్ లోకల్" ఆలోచనకు మద్దతు ఇస్తుంది మరియు మహిళల్లో ఫిట్‌నెస్ గురించి అవగాహన పెంచుతుంది మరియు ఆరోగ్యకరమైన జీవితాలను గడపడానికి వారిని ప్రోత్సహిస్తుంది.

సాంస్కృతిక వైవిధ్యం సాధికారత యొక్క ఈ వేడుకలో, ప్రముఖ నిపుణులు, బాలీవుడ్, టెలివిజన్ ప్రముఖులు, క్రీడా ప్రముఖులు, వ్యాపార మహిళలు, డిజైనర్లు, ప్రభావశీలులు, గృహిణులు, సంగీత పరిశ్రమకు చెందిన మహిళలతో సహా 5000 మందికి పైగా మహిళలు ఉత్సాహంగా పాల్గొనేందుకు సిద్ధంగా ఉన్నారు. ఇది విలక్షణమైన సంప్రదాయ వస్త్రధారణలో అలంకరించబడిన కార్యక్రమం. గతంలో సూరత్‌లో చీర వాకథాన్ నిర్వహించారు.

ఒక భారత్ చీర వాకథాన్' ముంబై ఎడిషన్‌ను ముంబైలోని బాంద్రా ఈస్ట్‌లోని బాంద్రా కుర్లా కాంప్లెక్స్‌లోని ఎం ఎం ఆర్ డి సి గ్రౌండ్‌లో రాష్ట్ర జౌళి శాఖ మంత్రి శ్రీమతి దర్శన జర్దోష్ మరియు పార్లమెంటు సభ్యురాలు (లోక్ సభ) శ్రీమతి పూనమ్ మహాజన్ సంయుక్తంగా ప్రారంభిస్తారు.

శ్రీమతి జర్దోష్ మాట్లాడుతూ, భారతదేశ ఆర్థిక రాజధాని ముంబైలో ఈ ఈవెంట్ ప్రత్యేక ప్రాముఖ్యతను కలిగి ఉంటుంది. ఇక్కడ స్త్రీ స్ఫూర్తి అంశంలో లోతుగా పొందుపరచబడింది. వివిధ నేపథ్యాల నుండి వచ్చిన మహిళలు, వారి విభిన్న ప్రాంతీయ శైలులను సూచించే చీరలు ధరించి, వైవిధ్యం యొక్క అందమైన వస్త్రాన్ని సృష్టిస్తారు మరియు 'ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్' స్ఫూర్తిని బలోపేతం చేస్తుంది.

ఇది ముంబై యొక్క శక్తివంతమైన స్ఫూర్తిని ప్రతిధ్వనించడమే కాకుండా లోతైన సాంస్కృతిక ప్రాముఖ్యతను వాకథాన్‌కు జోడిస్తుంది. ఆర్థిక, సాంస్కృతిక మరియు ప్రాంతీయ అంశాలను మిళితం చేయడం ద్వారా, 'వన్ భారత్ చీర వాకథాన్' అర్థవంతమైన ప్రభావాన్ని చూపడానికి సిద్ధంగా ఉంది, భారతదేశాన్ని వర్ణించే భిన్నత్వంలో ఏకత్వాన్ని ప్రదర్శిస్తుంది, అదే సమయంలో చేనేత హస్తకళ యొక్క శాశ్వత వారసత్వాన్ని ప్రోత్సహిస్తుంది. శ్రీమతి మహాజన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, "చీర అనేది కేవలం వస్త్రం మాత్రమే కాదు, మహిళల ఆర్థిక స్వాతంత్ర్యం మరియు స్వేచ్ఛకు చిహ్నం అని నేను నమ్ముతున్నాను. 'వన్ భారత్ సారీ వాకథాన్' అనేది భారతీయ వస్త్ర పరిశ్రమకు మద్దతు ఇచ్చే మరియు మహిళా సాధికారతను ప్రోత్సహించే వేదిక పైకి మహిళలను తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకుంది.

బహుళజాతి కంపెనీకి సీ ఈ ఓ అయినా లేదా స్వదేశీ మహారాష్ట్ర తెగకు చెందిన కోలీ మహిళ అయినా, పాల్గొనే ప్రతి ఒక్కరూ సాంప్రదాయ చీరలో అలంకరించబడి మారథాన్‌లో నడుస్తారు. చేనేత హస్త కళాకారుల పై గౌరవం మరియు భారతీయ సంస్కృతిపై భాగస్వామ్య ప్రేమ ద్వారా ఈ ఏకీకరణ పాల్గొనే వారందరికీ సాధారణ బంధం అవుతుంది. చేనేత రంగం మన దేశం యొక్క గొప్ప మరియు వైవిధ్యమైన సాంస్కృతిక వారసత్వానికి చిహ్నంగా ఉంది, అంతేకాకుండా పెద్ద సంఖ్యలో ప్రజలకు, ముఖ్యంగా మహిళలకు ఉపాధిని అందించే కీలక రంగాలలో ఒకటి. భారతదేశంలోని చేనేత రంగం 35 లక్షల మందికి పైగా వ్యక్తులకు ఉపాధినిస్తుంది. చేనేత చీర నేయడం యొక్క కళ దానితో ముడిపడి ఉన్న సాంప్రదాయ విలువలను కలిగి ఉంది మరియు ప్రతి ప్రాంతంలో సున్నితమైన చీరల రకాలు ఉన్నాయి. పైఠాని, కోట్‌పాడ్, కోట డోరియా, తంగైల్, పోచంపల్లి, కాంచీపురం, తిరుబువనం, జామ్దానీ, శాంతిపురి, చందేరి, మహేశ్వరి, పటోలా, మొయిరాంగ్‌ఫీ, బనారసి బ్రోకేడ్, టాంచోయ్, భాగల్‌పురి సిల్క్, బవాన్ బూటీ, పష్మీనా చీర మొదలైన చీరల ప్రత్యేకత ప్రత్యేకమైన కళ, అల్లికలు, డిజైన్‌లు మరియు సాంప్రదాయ మూలాంశాలతో ప్రపంచవ్యాప్తంగా చీరలను ఆకర్షిస్తాయి.

## లక్ష్మీనృసింహ స్వామికి బంగారు చెడీలు, వెండి కలశాల బహూకరణ

భువనగిరి, డిసెంబర్ 9: యాదగిరిగుట్టపై కొలువుదీరి ఉన్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారికి హైదరాబాద్‌కు చెందిన మహాలక్ష్మి గ్రూప్ కంపెనీ అధినేతలైన వినుకొండ చంద్రారెడ్డి, లక్ష్మి దంపతులు రెండు బంగారు చెడీలు, మరో ఐదు కలశాలు బహూకరించారు. రెండు లక్షల రూపాయల విలువచేసే రెండు కేజీల బరువున్న ఐదు వెండి కలశాలను వినుకొండ చంద్రారెడ్డి దంపతులు స్వయంగా అందజేశారు.

వినుకొండ చంద్రారెడ్డి దంపతుల తరఫున ఆయన ప్రతినిధులు ఏ పురుషోత్తం, భాస్కర్, హర్షవర్ధన్ రెండు బంగారు పూతతోగల చెడీలను స్వామివారికి సమర్పించారు. అదేవిధంగా 10 లక్షల విలువ గల సామగ్రిని అందజేశారు.

# మోదీ పాలనలో వివిధ రూపాల్లో ప్రజలు లబ్ధి పొందారు

న్యూఢిల్లీ, డిసెంబర్ 9:2014 నుంచి నేటి వరకు అన్ని సదుపాయాలు కల్పించాలనే లక్ష్యంతో ప్రధాని మోదీ పాలన చేస్తున్నారని కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. వైలవరం నియోజకవర్గం రాయనపాడులో వికసిత్ భారత్ సంకల్ప యాత్రను నిర్మలా సీతారామన్ ప్రారంభించారు. అనంతరం కేంద్ర పథకాలపై అవగాహన కల్పిస్తూ ఏర్పాటు చేసిన స్టాల్స్ ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హోంమంత్రి తానేటి వనిత, ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్, దగ్గుబాటి పురందేశ్వరి, కలెక్టర్ ఢిల్లీరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడారు. "సబ్ కా సాత్, సబ్ కా వికాస్ అనే నినాదంతో మోదీ ముందుకు సాగుతున్నారు. వివిధ పథకాల ద్వారా లక్షల కోట్ల రూపాయలు ప్రజలకు అందించారు. వివిధ రూపాల్లో ప్రజలు లబ్ధి పొందారు. ఇంకా పథకాలు అందని వారు ఉంటే... వారు కూడా తీసుకునే విధంగా అవగాహన యాత్ర చేపట్టారు. నవంబర్ 15 నుంచి మోదీ గ్యారంటీ రథం పేరుతో హామీలను ప్రజల్లోకి తీసుకెళ్లారు. బ్యాంకులకు వెళ్లాలంటేనే పేదలు భయపడేవారు. ఇప్పుడు బ్యాంకర్లే పేదల దగ్గరకి వచ్చి జీరో అకౌంట్లు ఓపెన్ చేయించారు. కేంద్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల సొమ్మును నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి వేశారు. పెద్ద పెద్ద దేశాల్లో కూడా అక్కడి ప్రభుత్వాలు ఈ విధానం అమలు చేయలేదు. అక్కడి పోస్ట్‌మెన్ల ద్వారా చెక్‌లు పంపించే వారు." అని పేర్కొన్నారు.

"మోదీ ఒక్క స్కీం ప్రారంభిస్తే ఎన్నో ఉపయోగాలు ఉంటాయి. జన్ ధన్ అకౌంట్ల ద్వారా దేశంలో అందరికీ బ్యాంకు ఖాతాలు ఉన్నాయి. ప్రతి పంచాయతీ పరిధిలో ప్రజలు ఈ రథం ద్వారా పథకాల సమాచారం తెలుసుకోవచ్చు. ప్రజలకు అర్హత ఉండి పథకం రాకుంటే... వెంటనే దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంది. 17 రకాల పథకాలు గ్రామీణ ప్రాంతాల ప్రజల కోసం మోదీ అమలు చేస్తున్నారు. ఆయుష్మాన్ భారత్ ద్వారా ఐదు లక్షల ఉచిత వైద్యం. కోవిడ్ నుంచి ఉచిత బియ్యం ఇస్తున్నారు. మోదీ మరో ఐదేళ్లు ఇది పెంచారు. రైతుల కోసం పీఎం కిసాన్ ద్వారా ఆరు వేలు ఇస్తున్నారు. ఫర్టిలైజర్ బస్తా రెండు వేలు విలువ చేసేది రూ. 266కే రైతులకు అందిస్తున్నారు. పీఎం విశ్వకర్మ పేరుతో చేతి వృత్తుల వారిని మోదీ ప్రోత్సహించారు." అని నిర్మలా సీతారామన్ వెల్లడించారు.

# కేసీఆర్ త్వరగా కోలుకోవాలి : రామోజీ రావు

హైదరాబాద్, డిసెంబర్ 9:బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ త్వరగా కోలుకోవాలని రామోజీ రావు ఆకాంక్షించారు. త్వరగా కోలుకొని రెట్టించిన ఉత్సాహంతో ప్రజా సేవకు పునరంకితం అవుతారని రామోజీ రావు ఆకాంక్షించారు. ఈ మేరకు కేటీఆర్‌కు రామోజీరావు లేఖ రాశారు.

కేసీఆర్‌కు హిప్ రిప్లేస్‌మెంట్ శస్త్రచికిత్స విజయవంతమైందని, ఆయన కోలుకుంటున్నారని వైద్యులు తెలిపారు. ప్రస్తుతం వాకర్ సాయంతో కేసీఆర్ నడుస్తున్నారని, మరో రెండు మూడు రోజుల్లో డిశ్చార్జ్ చేసే అవకాశం ఉందన్నారు. 6 నుంచి 8 వారాల రెస్ట్ అవసరమని వైద్యులు పేర్కొనారు. కేసీఆర్ ఆరోగ్య పరిస్థితి మెరుగు పడుతుందని తెలిపారు. త్వరితగతిన కోలుకోవడానికి అనుకూలంగా కేసీఆర్ శరీరం సహకరిస్తోందన్నారు వైద్యులు. మానసికంగా కూడా కేసీఆర్ దృఢంగా ఉన్నారని డాక్టర్లు తెలిపారు.

# కేసీఆర్ త్వరగా కోలుకోవాలని ఆలయాల్లో పూజలు

జగిత్యాల, డిసెంబర్ 9:తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు త్వరగా కోలుకోవాలని బీఆర్ఎస్ నాయకులు పలు ఆలయాల్లో పూజలు చేశారు. జగిత్యాల జిల్లా కొండగట్టు ఆంజనేయస్వామి దేవస్థానంలో చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, బీఆర్ఎస్ మల్యాల మండల శ్రేణులు పాల్గొని పూజలు చేశారు.

కేసీఆర్ పూర్తి ఆరోగ్యంతో కోలుకోవాలని కోరుతూ జడ్పీ చైర్పర్సన్ దావ వసంతసురేష్ ఆధ్వర్యంలో జగిత్యాల అర్బన్, రూరల్, పట్టణ బీఆర్ఎస్ నాయకులు అంబారిపేట్ గ్రామంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. వెంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్ర సాధకులు, బంగారు తెలంగాణ స్వాప్నికుడు కేసీఆర్ త్వరగా కోలుకోవాలని ప్రార్థించినట్లు జడ్పీ చైర్మన్ దావ వసంతసురేష్ పేర్కొన్నారు.

ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే అవకాశం కాంగ్రెస్ పార్టీకి ఇచ్చినప్పటికీ తెలంగాణ ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు ప్రతిపక్ష నేతగా ఎన్నో సేవలు అందించాలని భగవంతున్ని వేడుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జడ్పీటీసీ మహేష్, అర్బన్ ఎంపీపీ ములాసపు లక్ష్మి, మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్, సర్పంచులు, ఎంపీటీసీలు, సింగిల్ విండో చైర్మన్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ పదవులకు పలువురు బీఆర్ఎస్ నేతలు రాజీనామా

హైదరాబాద్ డిసెంబర్ 9 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );ఎమ్మెల్సీ పదవులకు పలువురు బీఆర్ఎస్ నేతలు రాజీనామా చేశారు.

పల్లా రాజేశ్వర్ రెడ్డి కడియం శ్రీహరి ,పాడి కౌశిక్ రెడ్డి ఎమ్మెల్సీలుగా నేడు రాజీనామా చేశారు ఈ మేరకు రాజీనామా లేఖలను శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డికి అందజేశారు. వీరి రాజీనామాలను మండలి చైర్మన్ ఆమోదించారు. ఇటీవలే జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో వీరు ముగ్గురూ ఎమ్మెల్యేలుగా గెలిచిన విషయం తెలిసిందే. జనగామ, స్టేషన్ ఘన్‌పూర్, హుజూరాబాద్ నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలుగా వీరు ఎన్నికయ్యారు. నిబంధనల ప్రకారం 15 రోజుల్లోపు ఏదో ఒక సభ్యత్వానికి రాజీనామా చేయాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో వారు ఎమ్మెల్సీ పదవులకు రాజీనామా చేశారు. ఖాళీ అయిన ఈ స్థానాలకు ఎన్నికల కమిషన్ ఆరు నెలల్లో ఎన్నికలు నిర్వహిస్తుంది.

# ప్రపంచంలో వేగంగా ఎదుగుతున్న ఆర్థిక వ్యవస్థల్లో భారత్ : రక్షణమంత్రి రాజ్‌నాథ్

న్యూఢిల్లీ, డిసెంబర్ 9: కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఫిక్కీ (ఈఎఅఅఎ) 96వ ఏజీఎంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన దేశ ఆర్థికాభివృద్ధిపై కీలక వ్యాఖ్యలు చేశారు. నేడు ప్రపంచంలోనే అత్యంత వేగంగా ఎదుగుతున్న ఆర్థిక వ్యవస్థగా భారత్ ఉందని.. కాబట్టి భారత్ ఆర్థిక ప్రగతి ఇతర దేశాల ఆర్థిక ప్రగతిపై సైతం ప్రభావం చూపడం సహజమేనన్నారు. భారతదేశాన్ని నేటి కాలంలో గ్రోత్ ఇంజిన్ అని పిలవడానికి ఇదే కారణమన్నారు. నేడు ప్రపంచంలోని ఐదు అగ్రశ్రేణి ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా భారత్ ఒకటిగా ఉందన్నారు. 2027 నాటికి ఎంతోమంది నిపుణులు తొలి మూడు ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా ఉంటామని చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు.

చైనా అభివృద్ధి వేగం తగ్గుతుందని, భారత్ అభివృద్ధి వేగం పుంజుకోనుందని నివేదిక పేర్కొంది. అంతకుముందు, ఫిక్కీ ఏజీఎంను ఉద్దేశించి కేంద్రమంత్రి పీయూష్ గోయల్ మాట్లాడుతూ.. 2047 నాటికి భారత్‌ను 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. ప్రభుత్వం, పరిశ్రమలు సమిష్టిగా ఇందుకోసం ప్రయత్నాలు చేస్తున్నాయన్నారు. ఇప్పటికే ప్రపంచంలోని ఐదు అగ్రశ్రేణి ఆర్థిక వ్యవస్థల్లో భారత్ చేరిందని.. దేశంలో 600 బిలియన్ డాలర్ల విదేశీ మారక నిల్వలు ఉన్నాయన్నారు. ఇన్వెస్టర్లు భారత్‌కు తరలిరావడం మన ఆర్థిక వ్యవస్థపై విశ్వాసం పెరిగిందని తెలియజేస్తుందన్నారు. విదేశీ బ్యాంకర్లు భారతీయ కరెన్సీని ప్రపంచంలోనే అత్యంత సురక్షితమైనదిగా పేర్కొంటున్నట్లు కేంద్రమంత్రి తెలిపారు.

# నకిలీ వీసాతో భారత్‌లోకి ప్రవేశించిన అమెరికా జాతీయుడు.. రెండేళ్లు జైలు శిక్ష విధించిన యూపీ కోర్టు

లక్నో, డిసెంబర్ 9:నకిలీ వీసాతో భారత్‌లోకి ప్రవేశించిన అమెరికా జాతీయుడికి ఉత్తరప్రదేశ్ కోర్టు రెండేళ్లు జైలు శిక్ష, రూ. 20,000 జరిమానా విధించింది. జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా 15 రోజులు జైలు శిక్ష అనుభవించాలని ఆదేశించింది. ఈ మేరకు న్యాయమూర్తి శుక్రవారం తీర్పు ఇచ్చారు. అమెరికా జాతీయుడైన 36 ఏళ్ల ఎరిక్ డేనియల్ బెక్‌విత్, ఈ ఏడాది మార్చి 29న నేపాల్ నుంచి భారత్‌లోకి ప్రవేశించాడు. నేపాల్, భారత్ సరిహద్దు ప్రాంతమైన ఉత్తరప్రదేశ్‌లోని మహారాజ్‌గంజ్ జిల్లా సోనౌలీలో ఇమ్మిగ్రేషన్ శాఖ అధికారులు అతడి పత్రాలను తనిఖీ చేశారు. నకిలీ వీసా ఉన్నట్లు గుర్తించడంతో మహారాజ్‌గంజ్ పోలీసులు అతడ్ని అరెస్ట్ చేశారు. ఐపీసీలోని సంబంధిత సెక్షన్లు, ఫారినర్స్ యాక్ట్ సెక్షన్ 14 కింద కేసు నమోదు చేశారు. నిబంధనల ప్రకారం భారత్‌లోని అమెరికా ఎంబసీకి, నిఘా వర్గాలకు సమాచారం అందించారు.

కాగా, ఈ కేసుపై విచారణ జరిపిన మహారాజ్‌గంజ్ చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ సౌరభ్ శ్రీవాస్తవ శుక్రవారం తీర్పు వెల్లడించారు. నకిలీ వీసాతో భారత్‌లోకి ప్రవేశించిన అమెరికా జాతీయుడు ఎరిక్ డేనియల్ బెక్‌విత్‌కు రెండేళ్లు జైలు శిక్షతోపాటు రూ.20,000 జరిమానా విధించారు. జరిమానా చెల్లించడంలో విఫలమైతే అదనంగా 15 రోజులు జైలు శిక్ష అనుభవించాలని తీర్పులో పేర్కొన్నారు. మహారాజ్‌గంజ్ ఏఎస్పీ అతిష్ కుమార్ సింగ్ ఈ విషయాన్ని శనివారం వెల్లడించారు.

# రెడ్ క్రాస్ హైదరాబాద్ జిల్లా శాఖ హెల్త్ కేర్ కన్వీనర్‌గా డా॥హరిప్రియ రెడ్డి

హైదరాబాద్ డిసెంబర్ 9 (ఎక్స్ ప్రెస్ న్యూస్);ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హైదరాబాద్ జిల్లా శాఖ హెల్త్ మరియు న్యూట్రిషన్ కన్వీనర్ గా డాక్టర్ హరిప్రియ రెడ్డి నూతనంగా నియమించారు. తన మీద నమ్మకంతో గత కొద్ది రోజుల నుండి రెడ్ క్రాస్ హైదరాబాద్ జిల్లా శాఖ నిర్వహించిన కార్యక్రమాలలో నిరంతరంగా పాల్గొని తన వంతు సహాయ సహకారాలు అందిస్తున్న నందున తన మీద నమ్మకంతో ఈ పదవికి ఎంపిక చేసిన హైదరాబాద్ జిల్లా శాఖ చైర్మన్ మామిడి భీమ్ రెడ్డి గారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.ఆధునిక జీవనశైలిని దృష్టిలో పెట్టుకొని మనం తీసుకునే ఆహారం ఎంత మోతాదులో ఉండాలి అది ఎంత పరిమాణంలో తీసుకోవాలో హైదరాబాద్ జిల్లా బ్రాంచ్ ఆధ్వర్యంలో ఉన్న వారికి అవగాహన కల్పిస్తానని ఈ సందర్భంగా తెలిపారు.

# వైవాహిక అత్యాచారం నేరం కాదు.. తేల్చి చెప్పిన హైకోర్టు ..

అలాహాబాద్, డిసెంబర్ 9: వైవాహిక బంధంలో బలవంతపు లైంగిక చర్యను నేరంగా పరిగణించలేమని అలహాబాద్ హైకోర్టు నేడు తీర్పు ఇచ్చింది.. వివాహానంతర తర్వాత తన భర్త బలవంతంగా అత్యాచారానికి పాల్పడ్డారని, ఈ సందర్భంలో తనను శారీరికంగా హింసించడాన్ని ఓ భార్య వేసిన పిటిషన్ను విచారించిన కోర్టు భార్యకు 18 సంవత్సరాలు నిండితే భారతీయ శిక్షాస్మృతి ప్రకారం.. వైవాహిక అత్యాచారాన్ని నేరంగా పరిగణించలేమని తీర్పును ఇచ్చింది. 'అసహజ నేరం' కింద ఆరోపణలు ఎదుర్కొంటున్న భర్తను నిర్దోషిగా తేల్చింది. నిందితుడిని ఐపీసీ సెక్షన్ 377 కింద దోషిగా నిర్ధారించలేమని జస్టిస్ రామ్‌మనోహర్ నారాయణమిశ్రా ధర్మాసనం తెలిపింది. వివాహబంధంతోనే భార్య,భర్తల మధ్య లైంగిక చర్య హక్కుగా వస్తుందని, ఇందులో బలవంతం చేయడం నేరకాదని పేర్కొంది..






# ఇంటి నుంచి ఓటు హక్కు వినియోగించుకున్న 3.30 లక్షల మంది ఓటర్లు

న్యూఢిల్లీ, డిసెంబర్ 9:వికలాంగులు, 80 ఏండ్లు పైబడిన ఓటర్లకు ఇంటి నుంచే ఓటు వేసేందుకు కేంద్ర ఎన్నికల సంఘం వెసులుబాటు కల్పించిన సంగతి తెలిసిందే.

ఈ క్రమంలో 11 రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో 3.30 లక్షల మంది వికలాంగులు, 80 ఏండ్ల పైబడిన వారు ఇంటి నుంచి తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు అధికారులు తెలిపారు. ఇందులో 2.6 లక్షల మంది సీనియర్ సిటిజెన్లు(80 ఏండ్లు పైబడిన వారు), 70 వేల మంది వికలాంగులు ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ ఓటర్లంతా బ్యాలెట్ పేపర్ ద్వారా ఓటు వేశారని తెలిపారు.

ఇటీవల ఎన్నికలు జరిగిన మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, మిజోరం, రాజస్థాన్, తెలంగాణ రాష్ట్రాలతో పాటు గుజరాత్, హిమాచల్ ప్రదేశ్, మేఘాలయ, నాగాలాండ్, త్రిపుర, కర్ణాటక రాష్ట్రాల్లో హోం ఓటింగ్ సదుపాయం కల్పించామన్నారు. ప్రజాస్వామ్యంలో వజ్రాయుధమైన ఓటు హక్కును వినియోగించుకున్న 2.5 లక్షల మంది సీనియర్ సిటిజెన్లకు ఎన్నికల కమిషన్ కృతజ్ఞతలు తెలుపుతూ లేఖలు రాసింది.

# ప్రతిష్ఠాపనకు అయోధ్య ముస్తాబు.. కళ్లకు కట్టనున్న రామయణ కాలంనాటి ఘట్టాలు..!

న్యూఢిల్లీ, డిసెంబర్ 9:విగ్రహ ప్రతిష్ఠాపన వేడుకలకు అయోధ్య రామయ్య ఆలయం ముస్తాబవు తున్నది. జనవరి 22న శ్రీరామ జన్మభూమి దేవాలయంలో ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం జరుగనున్నది. ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొననున్నారు. ఆలయ పునరుద్ధరణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. యూపీ ప్రభుత్వం సర్వాంగ సుందరంగా ఆలయాన్ని తీర్చిదిద్దుతున్నది. శ్రీరామ జన్మభూమి ఆలయాన్ని కలిపే ప్రధాన మార్గాలన్నింటిలో రామాయణ కాలం నాటి కీలకమైన ఘట్టాలను అందంగా చిత్రీకరించేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

సీఎం యోగి ఆదేశాల మేరకు అయోధ్య డెవలప్‌మెంట్ అథారిటీ (ఎఆం) రామజన్మభూమి ఆలయానికి వెళ్లే అన్ని ప్రధాన రహదారుల గోడలపై కళాఖండాలను అలంకరించే ప్రక్రియకు శ్రీకారం చుట్టింది. రామాయణ ఇతిహాసాలకు సంబంధించిన చిత్రాలతో అయోధ్య నగరాన్ని సుందరీకరించనున్నారు. టెర్రకోట కళాఖండాలు తొమ్మిది అడుగుల ఎత్తు, 20 అడుగుల వెడల్పుతో ఉండనున్నాయి. టెర్రకోట మ్యూరల్ ఇనిషియేటివ్ అయోధ్య డెవలప్‌మెంట్ హిస్టారిక్ సిటీ సర్క్యూట్స్, హెరిటేజ్ యొక్క వ్యూహానికి అనుగుణంగా ఉంటాయని అధికారులు పేర్కొన్నారు. టెర్రకోట కళాకండాలు తొమ్మిది అడుగుల ఎత్తు, 20 అడుగుల వెడల్పుతో 50కిపైగా కుడ్య శిల్పాలు, మ్యూరల్ పెయింటింగ్స్ ఉండనున్నాయి. వీటిని రామాయణ ఘట్టాల ఆధారంగా తీర్చిదిద్దనున్నారు.

నదీ గర్భంలో నుంచి సేకరించిన నాణ్యమైన బంకమట్టిన మాత్రమే ఇందుకు వినియోగించనున్నారు. ఇదిలా ఉండగా.. జనవరి 22 మధ్యాహ్నం 12.20 గంటలకు మృగశిర నక్షత్రంలో అభిజిత్ ముహూర్తంలో అయోధ్య రామయ్య విగ్రహానికి ప్రధాని మోదీ చేతుల మీదుగా ప్రాణప్రతిష్ఠ జరుగనున్నది. నాలుగు దశల్లో వేడుకలను నిర్వహించనున్నారు. తొలిదశలో కార్యాచరణ సిద్ధం చేస్తారు. రెండో దశలో 10కోట్ల కుటుంబాలకు రామయ్య అక్షింతలు, రాంలాల చిత్రం, కరపత్రం అందజేస్తారు. మూడో దశలో జనవరి 22న దేశవ్యాప్తంగా వేడుకలు నిర్వహించనున్నారు. నాల్గో దశలో జనవరి 26 నుంచి భక్తులకు అయోధ్య రామయ్య దర్శనం కల్పించనున్నారు.

# రాజీవ్ ఆరోగ్యశ్రీ, మహాలక్ష్మి పథకాలను ప్రారంభించిన కలెక్టర్

నిజామాబాద్, డిసెంబర్ 9:ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి పెంపు, మహిళలకు ఉచిత ప్రయాణ వసతి కల్పిస్తూ అందుబాటులోకి తెచ్చిన మహాలక్ష్మి పథకాలను జిల్లా స్థాయిలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు శనివారం లాంఛనంగా ప్రారంభించారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ముందుగా రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి పెంపు పథకాన్ని ప్రారంభించిన అనంతరం మహాలక్ష్మి పథకానికి శ్రీకారం చుట్టారు. మహిళలకు ఉచిత ప్రయాణ వసతి కల్పిస్తూ ఏర్పాటు చేసిన ఆర్టీసీ బస్సుకు కలెక్టర్ పచ్చ జెండా ఊపి పథకాన్ని ప్రారంభించారు. మహిళలు, బాలికలు, విద్యార్థినులతో కలిసి జిల్లా జనరల్ ఆసుపత్రి నుండి ఆర్టీసీ బస్టాండ్ వరకు కలెక్టర్ సైతం బస్సులో ప్రయాణం చేశారు. బస్సులోని మహిళలకు ఎలాంటి చార్జీలు లేకుండా జీరో ఫేర్ తో కూడిన మహాలక్ష్మి టికెట్ లను కలెక్టర్ స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఉత్సాహ భరిత వాతావరణం నెలకొంది. ఉచిత రవాణా వసతిని అందుబాటులోకి తేవడం పట్ల మహిళలు హర్షాతిరేకాలు వెలిబుచ్చుతూ, ప్రభుత్వానికి అనుకూలంగా నినాదాలు చేశారు. ప్రయాణ ప్రాంగణంలో పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చారు.

ప్రతిష్టాత్మక పథకాలను ప్రారంభించిన సందర్భంగా జిల్లా పాలనాధికారి రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం పరిమితిని ప్రభుత్వం రూ.5లక్షల నుండి రూ.10 లక్షలకు పెంచిందని, ప్రతి నిరుపేద కుటుంబానికి సాలీనా పది లక్షల రూపాయల వరకు విలువ చేసే వైద్య సేవలను ఈ పథకం ద్వారా ఉచితంగా అందించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని అర్హులైన ప్రతి కుటుంబానికి పరిమితి పెంపుతో కూడిన రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని వర్తింపజేసేలా పకడ్బందీ చర్యలు చేపట్టామన్నారు. అలాగే మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ పల్లె వెలుగు, ఎక్స్ ప్రెస్ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయం అందుబాటులోకి వచ్చిందన్నారు. వయసుతో నిమిత్తం లేకుండా మహిళలు, బాలికలు, యువతులు తెలంగాణ వ్యాప్తంగా ఉచితంగా ప్రయాణం చేయవచ్చని, ట్రాన్స్ జెండర్లకు కూడా ఉచిత రవాణా వసతి వర్తిస్తుందని తెలిపారు. ఆధార్, డ్రైవింగ్ లైసెన్స్, ఎలెక్షన్ ఐ.డీ వంటి ఏదైనా గుర్తింపు కార్డును చూపించి ఉచిత ప్రయాణ సదుపాయాన్ని పొందవచ్చన్నారు.

ఈ కార్యక్రమాల్లో ఆర్టీసీ ఆర్ఎం జాన్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సుదర్శనం, జిజిహెచ్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమరాజ్, నాయకులు మానాల మోహన్ రెడ్డి, తాహెర్ బిన్ హందాన్, రత్నాకర్, తదితరులు పాల్గొన్నారు.

# వారంలో 90గంటలు పని చేశా : ఇన్ఫోసిస్ మూర్తి

హైదరాబాద్, డిసెంబర్ 9:ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నారాయణ మూర్తి దేశ యువత వారంలో 70గంటలు పని చేయాలని సూచించిన విషయం తెలిసిందే. అయితే, ఈ వ్యాఖ్యలపై పెను దుమారం రేగింది. ఆయన వ్యాఖ్యలపై ఐటీ ఉద్యోగుల నుంచి వ్యతిరేకత వ్యక్తమైంది. మరికొందరు ఆయన వ్యాఖ్యలను సమర్థించారు. తాజాగా ఆయన మరోసారి పని గంటలపై కీలక వ్యాఖ్యలు చేశారు. జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో నారాయణ మూర్తి మాట్లాడుతూ.. తాను ఇన్ఫోసిస్‌లో వారంలో 85-90 గంటలు పని చేసిన సందర్భాలున్నాయన ఆయన.. ఆ కష్టం వ్యర్థం కాలేదన్నారు.

నేని స్థాపించిన సమయంలో వారానికి 70గంటలు అంతకంటే ఎక్కువ సమయం పని చేశానని చెప్పారు. 1994 వరకు వారానికి 85 నుంచి 90 గంటలు పని చేశానన్నారు. వారంలో ఆరు పనిదినాలు ఉండేవన్నారు. ఉదయం 6.20 గంటలకు ఆఫీసుకు చేరుకుంటే.. రాత్రి 8.30 గంటల సమయంలో ఆఫీసు నుంచి బయలుదేరేవాడినని తెలిపారు. నా 40సంవత్సరాలకుపైగా వృత్తి జీవితంలో.. వారానికి 70గంటలు పని చేశానని తెలిపారు. పేదరికం నుంచి బయటపడేందుకు ఏకైక మార్గం చాలా కష్టపడి పని చేయడమేనని తన తల్లిదండ్రులు తనకు నేర్పించారని.. తాను అవే పాటించానన్నారు.

ఇంతకు ముందు అక్టోబర్‌లో నారాయణ మూర్తి మోహన్‌దాస్ పాయ్‌తో జరిగిన 'ది రికార్డ్ అనే పాడ్‌కాస్ట్'లో నారాయణ మూర్తి 70 పని గంటలపై కీలక వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. చైనా, జపాన్ వంటి వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశాలతో భారత్ పోటీపడాలంటే పని వేళలతో పాటు పని ఉత్పాదకతను పెంచుకోవాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత జర్మనీ, జపాన్ ప్రజలు తమ దేశాల అభివృద్ధిపై దృష్టి సారించాయని, ఆర్థిక వ్యవస్థను పరుగులు పెట్టించేందుకు ఆ దేశాల్లో అనేక వారాల పాటు అదనంగా గంటల పాటు పని చేశారన్నారు. భారత్‌లోనూ వ్యాఖ్యలపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. పలువురు ఆయన వ్యాఖ్యలను వ్యతిరేకించగా.. మరికొందరు స్వాగతించారు.

# బిఆర్ఎస్ పార్టీ శ్రేణులను కంటికి రెప్పలా కాపాడుకుంటా - మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

## నాయకులు, కార్యకర్తలు ఎవరూ బాధపడొద్దు, అధైర్య పడొద్దు, అండగా నేనుంటా

మహబూబాబాద్, డిసెంబర్ 9:(నేటినిజం ప్రతినిధి): పాలకుర్తి నియోజకవర్గంలో పాలకుర్తి, కొడకండ్ల, పెద్దవంగర, తొర్రూరు, రాయపర్తి మండల కేంద్రాల్లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాజీ మంత్రి వర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకొని గత రెండు పర్యాయలు రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా బిఆర్ఎస్ ప్రభుత్వం పాలన సాధించింది. పాలకుర్తి నియోజకవర్గంను అన్ని విధాలా అభివృద్ధి చేశాను.ప్రజా తీర్పును గౌరవిస్తున్నా. రాజకీయాలలో గెలుపోట ములు సహజం, అధికారంలో లేకపోయినా ప్రజా సమస్యల పట్ల పోరాటం కొనసాగిద్దాం. పాలకుర్తి నియోజక వర్గంలో అభివృద్ధి, సంక్షేమా న్ని కొనసాగేలా చూద్దాం. బిఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం కృషి చేసిన ప్రతీ కార్యకర్తకు పాదాభివందనం. పాల కుర్తి బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు ఎవరూ బాధ పడవద్దు, అధైర్యపడొద్దు పార్టీ నాయకులను, కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుం టాను, పదవిలో ఉన్నా లేకపోయినా నియోజ కవర్గ ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. ఈ కార్యక్రమాల్లో ఆయా మండలాల ప్రజా ప్రతినిధులు, పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తొర్రూరు జర్నలిస్టులకు ఇచ్చిన డబుల్ బెడ్ రూమ్‌ల విషయంలో సమగ్ర విచారణ జరపాలి

## -టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాయకులు కొమ్మనబోయిన యాకయ్య, టీఎంజేఎఫ్ జిల్లా అధ్యక్షులు వీ. మహేష్.

మహబూబాబాద్, డిసెంబర్ 9:(నేటినిజం ప్రతినిధి): ఇటీవల మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తొర్రూరు జర్నలిస్టులకు ఇండ్ల కిరాయిలు కట్టలేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్న అర్హులైన నిరుపేద జర్నలిస్టులకు మొండిచేయి చూపి కొంత మంది అనర్హులైన జర్నలిస్టులుగా కొనసాగుతున్న కోటీశ్వరులకు రెండు పడకగదుల ఇండ్లు పంపిణీ చేసిన విషయంలో సమగ్ర విచారణ జరిపించి అర్హులైన నిరుపేద జర్నలిస్టులకు ఇండ్ల పంపిణీ చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ మహబూబాబాద్ జిల్లా నాయకులు కొమ్మనబోయిన యాకయ్య, మాదిగ జర్నలిస్టుల ఫోరం జిల్లా అధ్యక్షుడు వేల్పుల మహేష్ లు డిమాండ్ చేశారు. శనివారం తొర్రూరు డివిజన్ కేంద్రంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గత ఆరు నెలల క్రితం అన్నారం రోడ్డులోని బీసీలకు నిర్మించే డబుల్ బెడ్ రూమ్ లలో నిర్మాణాలు పూర్తి కాకపోయినా 40 మంది జర్నలిస్టులకు ఇండ్ల పంపిణీ చేసి పట్టాలు అందించారు. 2008లో గత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కూడా ఈ 40 మందిలో కొంతమందికి జర్నలిస్టుల కోటాలో ఇండ్ల పంపిణీ చేయడం జరిగిందని మళ్లీ రెండవసారి కూడా వారికే పంపిణీ చేసి అర్హులైన నిరుపేద జర్నలిస్టులకు మొండి చేయి చూపారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సందర్భంగా ఆయన పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి హనుమాన్ల ఝాన్సీ యశస్విని రెడ్డి ఈ ఇండ్ల పంపిణీ విషయంలో జరిగిన అవకతవకలపై సమగ్ర విచారణ జరిపి అర్హులైన నిరుపేద వర్కింగ్ జర్నలిస్టులకు ఇంటి జాగా తో పాటు ఇల్లు నిర్మాణం చేసి ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. నెల నెల 4000 రూపాయలు ఇండ్ల కిరాయిలు కట్టలేక ఆర్థిక భారంతో ఇబ్బందులు పడుతున్న నిరుపేద వర్కింగ్ జర్నలిస్టులకు ఇండ్ల పంపిణీ చేస్తే బాగుంటుందని ఆయన అన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ సభ్యులు చేను రామకృష్ణ, పున్నం సారయ్య, విమహేందర్, శేఖర్, రమేష్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య స్కూల్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ అవేర్నెస్

## -విద్యార్థులచే ప్రజలకు ట్రాఫిక్ పై అవగహన

రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 9:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణంలోని శ్రీ చైతన్య స్కూల్ యాజమాన్యం శనివారం పట్టణ సిఐ కరుణాకర్ ఆధ్వర్యంలో కోరుట్ల బస్టాండ్ వద్ద ట్రాఫిక్ అవేర్నెస్ కార్యక్రమాన్ని ట్రాఫిక్ అవేర్నెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాటశాల యాజమాన్యం విద్యార్థిని, విద్యార్థులచే ట్రాఫిక్ నియమాలవ పై ప్రజలకు తెలియవరిచేలా అవగాహన కల్పించారు. విద్యార్థిని, విద్యార్థులచే ట్రాఫిక్ గురించి ప్రదర్శించిన నాటిక(స్కిట్) వాహనాదారులను ఆకట్టుకుని, ఆలోచింపజేసింది. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ కె దిలీప్ కుమార్ మాట్లాడుతూ వాహనదారులు హెల్మెట్ ధరించి వాహనాలను నడిపినట్లైతే ప్రాణాపాయం లేకుండా ప్రయాణం చేయవచ్చని, సెల్ ఫోన్ మాట్లాడుతూ బైక్ నడిపితే జరిగే పరిణామల గురించి, ట్రాఫిక్ రూల్స్ తప్పకుండ పాటించాలనే అంశం గురించి మద్యపానం తాగి నడిపితే కలిగే ఇబ్బందుల గురించి, మైనర్ పిల్లలకు బైక్ ఇచ్చినట్లయితే జరిగే ఇబ్బందుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ ఎం శ్రీధర్, డైరెక్టర్ ఎం విద్య, ఏజీఎం ముద్రకోల రాజు, ప్రిన్సిపల్ సుదీష్ కుమారి, డీన్ పీ శేఖర్, ఏఓ సుధీర్, పీఈటి సుధాకర్, మారుతి ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌లో ఘనంగా పేరంట్స్‌కి మస్త్ కార్యక్రమం

## -తల్లితండ్రులు పిల్లలను సన్మార్గంలో పయనించేలా చూడాలి

## -అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వి నరేందర్ రెడ్డి

కరీంనగర్, డిసెంబర్ 9 (నేటినిజం ప్రతినిధి): కరీంనగర్ పట్టణ పరిధిలోని కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్లో శనివారం పేరంట్స్ కి మస్త్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వి నరేందర్ రెడ్డి హాజరై మాట్లాడారు. తల్లిదండ్రులు పిల్లలకు మంచి గుణాలతో పాటు ఉత్తమంగా ఎదిగే లక్షణాలను తెలియపర్చాల్సిన అవసరం ఎంతగానో ఉందని సూచించారు. పిల్లలను సన్మార్గంలో పయనించే విధంగా ప్రోత్సాహం అందించాలని తెలిపారు. తల్లిదండ్రులు పిల్లల ఎదుగుదలకై ఉత్తమంగా తీర్చిదిద్దడానికై నిరంతరం శ్రమిస్తారని, వారు చేసే కష్టం చాలా స్ఫూర్తిదాయకమని చెప్పారు. పిల్లలు వారి తల్లిదండ్రులు నిర్దేశించిన మాటలను, బాటను అనుసరించాలని, దిగ్విజయంగా ముందుకు పయనిం చాలని కోరారు. నేటి పోటీ ప్రపంచంలో చాలా మంది తల్లిదండ్రులు పని ఒత్తిడి వలన శ్రద్ధ వహించకపోవడం పట్ల విద్యార్థులు దురలవాట్లకు బానిస అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు పరిస్థితులకునుగుణం గా ప్రణాళికలను రూపొందించాలని, విజయం సాధించే పద్ధతులను తెలియపర్చాలని కోరారు. సమయాన్ని కేటాయించి చాలా మంది కుటుంబంతో సమయాన్ని గడిపి అభివృద్ధి పర్చాలని చెప్పారు. ప్రతి ఒక్కరు తల్లిదండ్రుల పట్ల అమితమైన ప్రేమ వాత్సల్యం చూపెట్టాలని మరియు విధేయంగా ఉండాలని సూచించారు. వారు నిర్దేశించిన లక్ష్యాలను ఎటువంటి ఆటంకం లేకుండా సాధించి కుటుంబానికి మంచి పేరును సంపాదించాలని కోరారు. వేడుకలలో భాగంగా విద్యార్థుల తల్లిదండ్రులు ప్రదర్శించిన గుమ్మడి... గుమ్మడి.... బుల్లెట్ బండి, ముకాబులా...ముకాబులా, నాగులమ్మ... నాగులమ్మ నృత్యాలు, ఆలపించిన వలు గేయాలు, వరించిన పద్యాలు చాలా అలరింప చేశాయి. సుమారు 250 మంది తల్లిదండ్రులు వివిధ సాంప్రదాయ దుస్తుల్లో విచ్చేసి అహ్లాదకరమైన వాతావర్ణాన్ని రెట్టింపు చేశారు. ఏఏ కార్యక్రమంలో భాగంగా ఏక్ మినెట్, క్యారమ్స్, మ్యూజికల్ చేర్, జానపద నృత్యాలు, ఎక్మినట్, తదితర కార్యక్ర మాలు చాలా అలరించాయి. సుమారు 200 పైగా తల్లిదండ్రులు పాల్గొని వారి పిల్లలతో కలసి పటు పోటీలలో పాల్గొని పట్ల ప్రేమ వాత్సల్యాన్ని చూపించి ఆనందాన్ని పెంపొందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదం డ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వైసీపీ ప్రభుత్వం వెంటిలేటర్‌పై ఉంది

## - ఏపీ టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు

శ్రీకాకుళం డిసెంబర్ 9 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: వైసీపీ ప్రభుత్వంపై ఏపీ టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు విమర్శలు గుప్పించారు. వైసీపీ ప్రభుత్వం వెంటిలేటర్‌పై ఉందని విమర్శించారు. వంద రోజుల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుందని అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

మళ్లీ రామరాజ్యం వస్తుందని, కరువు వచ్చినా.. వరద వచ్చినా.. ప్రజలకు ఏం బాధ వచ్చినా ప్రభుత్వం ఉందన్న విషయం ప్రజలు ఎప్పుడో మర్చి పోయారని విమర్శించారు.శ్రీకాకుళం జిల్లాకు చివరన ఓ వనికి మాలిన.. అవగాహన లేని మంత్రి ఉన్నాడని, కాలువల్లో పూడికలు తియ్యకపోవడం వలనే రైతాంగానికి ఈ దుస్థితి వచ్చిందని అచ్చెన్నాయుడు మండిపడ్డారు. తక్షణమే శ్రీకాకుళం జిల్లాను నందిగాం మండలంను కరువు మండలంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. వంద రోజుల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే ఈ సంవత్సరం పంట నష్టపరిహారాన్ని కూడా తామే చెల్లిస్తామని రైతులకు అచ్చెన్నాయుడు హామీ ఇచ్చారు.

# ఆర్యవైశ్య సంఘ కరీంనగర్ పట్టణ యువజన అధ్యక్షులుగా తణుకు సాయి

## - మహిళా అధ్యక్షురాలుగా రావికంటి భాగ్యలక్ష్మి...

కరీంనగర్, డిసెంబర్ 9 (నేటినిజం ప్రతినిధి): కరీంనగర్ పట్టణ ఆర్యవైశ్య యువజన సంఘ అధ్యక్షులుగా తణుకు సాయి కృష్ణ , మహిళా సంఘ అధ్యక్షురాలిగా రావికంటి భాగ్యలక్ష్మినియమితులయ్యారు. పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు నగునూరి రాజేందర్ శనివారం నియమక ఉత్తర్వుల ను ఆర్యవైశ్య ప్రముఖల సమక్షంలో తణుకు సాయి , రావికంటి భాగ్యలక్ష్మి కి అందజేశారు. ముఖ్యంగాఆర్యవైశ్య సంఘ యువజన, మహిళా విభాగానికి నూతనంగా నియమితులైన సాయి, భాగ్యలక్ష్మి లు బీద ఆర్యవైశ్యులకు సహాయ సహకారాలు అందిస్తూ, ఆర్యవైశ్యుల ఐక్యత , అభివృద్ధి , సంఘ పటిష్టత కోసం కృషి చేయాలని పట్టణ అధ్యక్షులు నగునూరి రాజేందర్ ఈ సందర్భంగా సూచించారు. ఇరువురు రెండేళ్ల పాటు పదవి లో కొనసాగుతారని నియామకపు ప్రకటనలో తెలియజేశారు.

ఇట్టి కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రతినిధులు, ముఖ్య అతిథులు రాష్ట్ర ఉపాధ్యక్షులు కన్న కృష్ణ , మాజీ జిల్లా అధ్యక్షులు ఏవి మల్లికార్జున్ , జిల్లా ప్రధాన కార్యదర్శి శివనాధుని శ్రీనివాస్ ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తొడుకునూరి కరుణాకర్ , వాసవి సేవాదళ్ అధ్యక్షులు రాచమల్ల ఆంజనేయులు , సేవా కేంద్రం డైరెక్టర్ కొమురవెల్లి వెంకటేశం, తొడుకునూరి హరి ప్రసాద్, కైలాస నవీన్, ఏవీఎం మల్లికార్జున్, సుద్దాల వెంకటేష్, దేవిశెట్టి నవీన్, సాయి ప్రభు, పెద్ది వేణు, కిట్టు ,సామ ఆకాష్, బంగారు, చిట్టి మల్ల రాహుల్, అల్లంకి సంతోష్ ,అయితే సూరజ్, నిఖిల్ ,సాయిరాం ,శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.


## ఆహ్వానం

తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ

మరియు పాలపిట్ట బుక్స్ ఆధ్వర్యంలో

జి. ఉమామహేశ్వర్ కథల సంపుటి

నెమలీకలు-నెమరువేతలు

పరిచయ సభ

అధ్యక్షులు

డా. ఏనుగు నరసింహారెడ్డి

ముఖ్య అతిథి

సమ్మెట ఉమాదేవి

విశిష్ట అతిథి

మామిడి హరికృష్ణ

గౌరవ అతిథి

సుధాకర్ నీల్

ఆత్మీయ అతిథులు

కోడూరి విజయ్‌కుమార్

గుడిపాటి

వేదిక: రవీంద్రభారతి మినీహాలు, హైదరాబాద్

తేదీ: ఆదివారం, 17 డిసెంబర్ 2023

ఉదయం 10.30 గంటలకు

అందరూ ఆహ్వానితులే


# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

## -రాజన్న ఆలయంలో కాంగ్రెస్ శ్రేణుల ప్రత్యేక పూజలు

రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 9:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణంలో శనివారం సోనియా గాంధీ తెలంగాణ ప్రధాత సోనియా గాంధీ 77వ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజన్న ఆలయంలో ప్రత్యేక కోడె మొక్కు చెల్లించి, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయం ముందు కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాలుగున్నర కోట్ల ప్రజల ఆకాంక్షల మేరకు తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చినటువంటి తల్లి సోనియా గాంధీ జన్మదిన వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. సోనియా గాంధీ గొప్పగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం అన్నారు. ఆరు గ్యారెంటీలో రెండు గ్యారెంటీలను సోనియా గాంధీ జన్మదినం సందరణంగా అమలు చేశారని, అందులో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం అమలు కాబోతుందని తెలిపారు. ఆరోగ్యశ్రీ 10 లక్షల పెంచుతూ అమలుకు హీరో నుండే సోనియా గాంధీ జన్మదిన సందర్భం నుండే మొదలవుతుందని, రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో కూడా అధికారంకి రాబోతుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, సాగరం వెంకటస్వామి కౌన్సిలర్లు బింగి మహేష్, వంగల దివ్య శ్రీనివాస్ నాయకులు కూరగాయల కొమురయ్య, పుల్కం రాజు, పాత సత్యలక్ష్మి, సూగూరి లక్ష్మి, చిలుక రమేష్, పులి రాంబాబు గౌడ్, పీర్ మహమ్మద్, కనికరపు రాకేష్, నాగుల రాము గౌడ్, వస్తాదు కృష్ణ గౌడ్, కోయల్ కార్ మస్తాన్, నాగుల విష్ణు, కోలూకాని రాజు, తోట రాజు, తోటలహరి, బొజ్జ భారతి, అక్కన పెల్లి నరేష్, ముప్పిడి శ్రీధర్, ముంజ ఉమేందర్, కూర దేవయ్య, అబ్దుల్ రజాక్, దండుగుల తిరుపతి, కోయానేని శ్రీనివాస్, నాగుల మహేష్, లింగంపల్లి కిరణ్, గంటల ప్రకాష్, సాబీర్, కుతాడి రాజేశం, సిరిగిరి శ్రీకాంత్, మండే రాజు, దాడి మల్లేశం,వలి, మర్రిపల్లి రాజు, ఆటో లింగం తదితరులు ఉన్నారు

# సోనియమ్మ జన్మదిన వేడుకలు



ఖమ్మం, డిసెంబర్ 9:(నేటినిజం ప్రతినిధి): పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలం జీళ్ళచెరువు గ్రామంలోని వెంకటేశ్వరస్వామి దేవాలయ ఆవరణలో జీళ్ళచెరువు కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో పెండ్ర అంజయ్య పర్యవేక్షణలో తెలంగాణ తల్లి సోనియాగాంధీ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు, మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి హాజరై కేక్ కట్ చేసి సోనియాగాంధీకి అభినందనలు తెలిపారు. అనంతరం వెంకటేశ్వర స్వామి ఆలయంలో 148మెట్లకు మొట్టుకో కొబ్బరికాయ చొప్పున కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. అంతకంటే ముందుగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినందుకు, పాలేరు నియోజకవర్గంలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి భారీ మెజారిటీతో గెలిచినందుకు మంత్రిగా బాధ్యతలు చేపట్టినందుకు హర్షం వ్యక్తం చేస్తూ శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయం ప్రత్యేకంగా పూజలు చేశారు. అర్చకులు, చైర్మన్ ఘనంగా స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేశారు.

Printed, Published and own ed by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telang ana. Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. **RNI No.52865/93.**
E-mail :netinijam93@gmail.com.